ANDHRA BHOOMI SECUNDERABAD Phone No 74003.

ఉదయం ★ ★ Regd: A-389.

ఆంధ్రభూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	వీధికంగా
సవత్సరానికి	రు. 28-00	రు 23-00
అర్ధ సవత్సరానికి	రు 15-00	రు 12-00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-25
నెలకు	రు 2-85	రు. 2-25

ఆంధ్రభూమి

ఎడిటర్: గో రా శా స్త్రి

(10401)

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్యాబినెట్ 99 అం॥ వరకు		
కంట్రాక్టు	కాలం అం॥ 18	4-00
100 అం. 12 నెలలు	,,	3 00
కంపెనీలు పెండరు కోర్టు నోటీసులు	,,	6 00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	,,	4-00

సంపుటి: 2 సంచిక: 311 ★ సికిందరాబాద్, 27-8-1962 సోమవారం ★ 4 పేజీలు: 7 నయా పైసలు

యూనివర్సిటీలో ప్రవేశానికి సంకుచిత తత్వాలు అడ్డంకి కారాదు

జాతీయసమైక్యతా వ్యవహారాల జోనల్ కౌన్సిళ్ళ కమిటీ స్పష్టీకరణ: ఆంక్షల తొలగింపునకై పరిశీలక బృందాన్ని నియమించాలని సిఫార్సు

చిత్తూరు ఉపఎన్నిక

ఇంతవరకు శ్రీ రంగాకు 970 ఓట్ల మెజారిటీ

మిగతా ఆరు అసెంబ్లీ నియోజక వర్గాలలో నేడే లెక్కింపు

చిత్తూరు. ఆగస్టు 26 (పి టి ఐ.)

చిత్తూరు పార్లమెంటరీ నియోజక వర్గంలో నిన్నటి ఉపఎన్నికలలో పోలైన ఓట్లలో వేడు లెక్కింపినంత వరకు స్వతంత్రపార్టీ అభ్యర్థి శ్రీ యన్. జి. రంగాకు 970 ఓట్లు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ విశ్వనాథ రెడ్డికన్నా అధికంగా వచ్చినవి. పేపం శేరి అసెంబ్లీ నియోజక వర్గంలో పోలైన ఓట్ల లెక్కింపు మాత్రమే నేడు జరిగింది. కాంగ్రెస్ అభ్యర్థికి 19 518 ఓట్లు శ్రీ రంగాకు 20.488 ఓట్లు లభించాయి. వెల్లనిట్టు 1584.

చిత్తూరు పార్లమెంటరీ నియోజక వర్గంలో వర్గంలోని ఏడు అసెంబ్లీనియోజక వర్గాలలో ఒక దానిలో పోలైన ఓట్ల లెక్కింపు నేడు జరిగింది మిగిలిన ఆరుని యోజకవర్గాల ఓట్లలెక్కింపు రేపు ప్రాంగంభ మౌతుంది.

పేపంశేరి అసెంబ్లీ ని యో జ క వర్గంలో తృతీయ సాధారణ ఎన్నికలలో ఇండిపెండెంటు అభ్యర్థి గెలుపొందాడు.

చిన్న తరగతుల నుంచే ఇంగ్లీషు, హిందీ భాషలు బోధించాలని సలహా

బొంబాయి. ఆగస్టు 26 [పి టి ఐ]

జననం, లేక నివాస స్థలం కులం లేక మతం ప్రాతిపదికపై ఏ విద్యార్థికి దేశంలోని ఏ విశ్వవిద్యాలయంలోను ప్రవేశాన్ని నిరాకరించలేదని జాతీయ సమైక్యతా సాధనపై జోనల్ కౌన్సిళ్ళ కమిటీ సమావేశం నేడు సుస్పష్టంగా ప్రకటించింది.

కేంద్రహోం మంత్రి శ్రీలాల్ బహదూర్ శాస్త్రి ఐదు జనరల్ కౌన్సిళ్ళ ఉపాధ్యక్షులతో కూడిన ఈ కమిటి ఈ సమస్యపై నేడు మధ్యాహ్నం నాలుగు గంటలసేపు జరిగిన సమావేశం చర్చించిన విమ్మట విద్యా సంస్థలలోని ప్రవేశానికి నివాసస్థలం ప్రాతిపదికపై ఏర్పడిన అవరోధాలను తొలగించే మార్గాన్ని రూపొందించే నిమిత్తం ఐదుగురు సభ్యులతో పరిశీలక బృందాన్ని నియమించాలని సిఫార్సు చేసింది.

వివిధ రాష్ట్రాలలో భాషా తదితర అల్పసంఖ్యాక వర్గాలకు కల్పించిన రక్షణలను పరిశీలించి సూ ఇప్పటికన్నా చిన్న వయసు నుంచి ఇంగ్లీషు హిందీ భాషలలో బోధన ప్రారంభించాలని సూచించింది.

ఇంగ్లీషును ప్రస్తుత మూడవతరగతి నుంచి మధ్యప్రదేశ్ పశ్చిమబెంగాల్ ముడిపూర్. కేరళ రాష్ట్రాలలోను నాలుగవ తరగతినుంచి అస్సాం, త్రిపురలలోను ఐదవతరగతినుంచి మద్రాస్ మహారాష్ట్ర మైసూరు ఢిల్లీలలోను. రెండవ తరగతినుంచి ఆంధ్రప్రదేశ్ బీహార్. జమ్ము కాశ్మీర్. ఒరిస్సా. పంజాబ్ లలోను 8 వ తరగతి నుంచి గుజరాత్ రాష్ట్రాలలోను బోధన ప్రారంభించడం జరుగుతున్నట్టు కమిటీకి నివేదించబడింది.

అల్పసంఖ్యాక వర్గాలకు వారి మాతృభాషలోనే విద్యాబోధనచేస్తున్న ప్రాథమిక పాఠశాలల సంఖ్య గత కొద్ది సంవత్సరాలలో ఇనుమడించిందనీ ఈ స్కూళ్ళలో చదువుకునేవారి సంఖ్య పెరిగిందని కూడా కమిటీకి నివేదించబడినది

సెకండరీ స్థాయిలో అల్పసంఖ్యా వర్గాలకువారి మాతృభాషలో విద్యాబోధన సౌకర్యం ఇంకా కల్పించని రాష్ట్రాలు త్వరలో అలాచేయాలని కమిటీ సిఫార్సు చేసింది. ఈవిషయంలో ముఖ్యమంత్రుల సమావేశ నిర్ణయాలని పెక్కురాష్ట్రాలు తప్పనిసరి అమలు జరిపాయనే విషయం కమిటి గమనించింది

మాతృభాషలలో అల్పసంఖ్యాక వర్గాలకు విద్యా గరపుతున్న పాఠశాలకు అనుబంధ సౌకర్యాలు తగినట్టుగానే ఉన్నాయన్ని అన్ని రాష్ట్రప్రభుత్వాలు తెలిపినట్టుగా కమిటికి నివేదించబడినది

ప్రస్తుతం ఉత్తర ప్రత్యుత్తరాలకు ప్రచార కార్యక్రమాలకూ ఇప్పటికే పెక్కురాష్ట్రాలు అల్పసంఖ్యాక వర్గాల భాషలను వాడుతున్నాయి. మిగిలిన రాష్ట్రాలు ఈ విషయంలో తగుచర్యలు గైకొనటానికిముందు 1961 జనాభా లెక్కల గణాంక వివరాలకు ఎదురు చూస్తున్నవి.

పెక్కు రాష్ట్రాలిప్పటికే ప్రధాన చట్టాలు నియమావళుల సారాంశాన్ని అల్పసంఖ్యాక వర్గాల భాషలలో ప్రచురించాయి. పెక్కు రాష్ట్రాలు ఇందునిమిత్తం అనువాదశాఖలను నెలకొల్పినవి

స్థానిక భాషలో పరీక్షను నియామక శాఖలలోశాక అటు పిమ్మటనే జరిపే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వ సిబ్బంది నియామకానికి సంబంధించిన నిబంధనల సవరించేందుకై చర్యలు గైకొన్నట్టు 14 రాష్ట్ర ప్రభుత్వాలు నివేదించాయి.

రాష్ట్ర సర్వీస్ కమిషను ఇప్పటికి పరీక్షలను ఇంగ్లీషులోనే జరుపుతూ కోరిన అభ్యర్థులు హిందీలో సమాధానాలు వ్రాసే సౌకర్యాన్ని కల్పించాయి

వివిధ యూనివర్సిటీల డిప్లొమాలను డిగ్రీలను గుర్తించే విషయంలో పూర్వపు సిఫార్సులను ఇంతవరకు అమలు జరపని రాష్ట్రాలన్నీ ఈ విషయంలో తగు చర్యలు గైకొనవలసిందిగా కోరాలని కమిటీ నిర్ణయించింది

జాతీయ సమైక్యతా లక్ష్య సాధనకు తగు చర్యలను రూపొందించే నిమిత్తం రాష్ట్ర ప్రచార శాఖల డైరెక్టర్లు, సమాచార శాఖ ఉద్యోగుల సదస్సును ఏర్పాటు చేయాలని కూడా కమిటీ సిఫార్సు చేసింది.

ఉధాంట్ పథకానికి అదౌలా అంగీకారం

లియోపాల్డ్‌విల్ ఆగస్టు 26 (రాయిటర్)

కాంగో వివాద పరిష్కారానికి ఫెడరల్ రాజ్యాంగాన్ని రూపొందించడానికి సమితి ప్రధాన కార్యదర్శి ఉధాంట్ మాంచించిన పథకంతో తాను ఏకీభవించానని కాంగో ప్రధాని సిరిల్లా అదౌలా గతరాత్రి అన్నారు.

గత రాత్రి రేడియోలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

కాటాంగాతో ఉన్న వివాద పరిష్కారానికి అవసర మయితే సర్వ విధాలూ అనుసరించాలని అభిలషిస్తున్నట్టు ఆయన అన్నారు.

దేశ సార్వభౌమ్యాధికారానికి భిన్నోదాలిచ్చే ఉద్దేశ్యం తనకు లేదని ఆయన అన్నారు.

కాంగో సమస్య ఇద్దరువ్యక్తులమధ్య ఉన్నదిగాదాననీ కానీలేక ఆర్థిక వివాదం కాని కాదని ఆయన అన్నారు.

ఉన్నత జీవనాన్ని కొనసాగించాలనే కోటి సలలై లక్షల ప్రజల అభీష్టానికి సంబంధించిన సమస్య అని ఆయన అన్నారు.

ఫెడరల్ రాజ్యాంగాన్ని ఏర్పాటు చేయడానికి తమ ప్రభుత్వం ముసాయదా పథకాన్ని రూపొందిస్తున్నదని ఆయన అన్నారు.

వచ్చే నెలలో పార్లమెంటు సమావేశం జరగనున్నదని. ఆ సమయంలో ఈ పథకాన్ని పార్లమెంటుకు సమర్పించడం జరుగుతుందనీ ఆయన అన్నారు.

అవతరించక ముందే పాక్ ముస్లింలీగ్‌లో పెత్తనానికెక్కుమ్ములాట

కరాచీ ఆగస్టు 26 (పి టి. ఐ.

ప్రభుత్వ ప్రోత్సాహపాలితంతోపునరుజ్జీవనమవుతున్న ముస్లిం లీగ్ పాకిస్తాన్ లో ప్రధాన రాజకీయ పక్షం కాగలదనటంలో సందేహం లేదుకాని వచ్చేనెల 4వ తేదీన జరిగే ప్రారంభ సమావేశంలోనే పార్టీపై అధిపత్యానికి ప్రస్తుతం అధికారంలో ఉన్న వర్గానికి తది తరులకు కుమ్ములాటకు కూడా నాందికాగలదని అభిజ్ఞ రాజకీయ పరిశీలకులొకరు పేర్కొన్నారు.

పార్టి నియమావళిని ఆమూలాగ్రం సవరించాలని కోరుతున్న పునరుద్ధరణ వాదులను మంత్రివర్గ ముఖ్య వ్యక్తిరేకిస్తున్నది.

ఇక ప్రభుత్వ వైఖరి అమెరికన్ పార్టీల సరళి నియామావళిని అన్వయింపచేసుకోవాలంటు కేంద్రమంత్రి నజబుల్ ఖాదర్ చేసిన సూచనలో వ్యక్తమౌతున్నది

పాకిస్తాన్ రాజ్యాంగం అధ్యక్ష పరిపాలనకు నిర్దేశిస్తున్నది గనుక అమెరికన్ పార్టీల సరళి నియమావళినే స్వీకరించటం సముచితమని ఫజలుల్ ఖాదర్ గత శుక్రవారనాడు లాహోర్ పత్రికాగోష్ఠిలో ప్రకటించారు.

అత్యంత క్లిష్టమైన అమెరికన్ సరళి పాకిస్తాన్ పరిస్థితికి తీసినది కాదంటూ పై సూచనను జాహోర్లాటంగా వ్యతిరేకించటం ప్రకటన చేయటంతో అధికార వర్గం ప్రతిపాదనను లీగ్ లోనిఒకముఖ్య వర్గంమే ప్రతిఘటించడం తథ్యమని తేలుతున్నది

నాగార్జున సాగర్ నిర్మాణం జాగుకు కేంద్రమే కారణం

అదనులో సహాయం అందచేయటంలేదని రాష్ట్ర ప్రభుత్వం ఇరిగేషన్ సలహాదారు శ్రీ వెంకటకృష్ణయ్యర్ వివరణ

హైదరాబాదు. ఆగస్టు 26

కేంద్రప్రభుత్వ సహాయం సరిపడంగా లేనందున నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణంపూర్తి ఆలస్యం జాగుతున్నదని ఆంధ్రప్రభుత్వ నీటివనరుల సలహాదారుడు శ్రీ యల్. వెంకటకృష్ణయ్యర్ నిన్న సత్రికా విలేఖరులతో అన్నారు.

కేంద్రం సంవత్సరానికి 20 కోట్ల రూపాయల మేరకు ఆర్థిక సహాయం చేయగలదనే భావంతో ఈ ప్రాజెక్టు నిర్మాణం 1965 నాటికి పూర్తి కాగలదని భావించామని కాని 10 కోట్ల రూపాయల ధనాన్ని మాత్రమే కేంద్రం యిస్తున్నదని నిర్మాణం 1971-72 నాటికి గాని పూర్తవదని కూడా ఆయన తెలిపారు

కాలింపాంగ్ రోడ్లకు గండ్లు

కాలింపాంగ్. ఆగస్టు 26 (పి టి ఐ.)

ఎడతెరపిలేని వర్షాల ఫలితంగా మిరాశాదేశంలో కలిపే కాలింపాంగ్ రోడ్ నిన్నటికి పెక్కుచోట గండ్లుపడ్డు ఇళ్ళకడకు చేరిన కార్తలవల్ల తెలుస్తున్నది

రష్యాచే రెండు అణ్వస్త్ర పరీక్షలు

వాషింగ్టన్ ఆగస్టు 26 [రాయిటర్]

సోవియట్ యూనియన్ నిన్న వాతావరణ లో రెండు అణ్వస్త్ర ప్రయోగాలు జరిపింది

ఈ అణ్వస్త్రాలలో ఒకటి అనేక మెగాటన్నుల శక్తితో ఆర్కిటిక్ లోని నోవాయా జెమ్లియా ప్రాంతంలో ప్రయోగించారని మరొక అణ్వస్త్ర ప్రయోగం మధ్య సైబీరియా సెమిపాలాటిన్స్క్ ప్రయోగస్థానంవద్ద జరిపారని అణుశక్తి సంఘం ఇక్కడ ప్రకటించింది.

దేవయ్యా...

"తాగి వచ్చి కల్లు తండివల్లకాదు, దొంగమందువల్లకాదు; ఆతని సుస్వరం వందేళ్ళలో గెలిచింది"

ఆల్జీర్స్‌నుంచి బెన్ బెల్లా నిష్క్రమణ

ఆల్జీర్స్. ఆగస్టు 26 (ఎ. పి.)

రాజకీయ మండలి నాయకుడు బెన్ బెల్లా టలాన్‌కు వెళ్ళినట్టు గెరిలా దళాల ఆధీనంలో ఉన్న ఆల్జీర్స్ రేడియో నేడు ప్రకటించింది.

సంప్రదింపులకై తన అంగరక్షకుడు మేజర్ హాజ్జి బెన్ బెల్లాతోపాటు వెళినట్లు మాత్రమే ఈ రేడియో ప్రకటించింది.

ప్రజాప్రతినిధులలో ఆత్మ సంయమనం అత్యంత ప్రధానం

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణ ఉద్బోధ

న్యూఢిల్లీ. ఆగస్టు 26 [పి టి ఐ]

దేశంలోని వివిధ శాసన సభలలో నానాటికి ఎక్కువగానంభవిస్తున్న క్రమశిక్షణా రహిత సంఘటనలపట్ల రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేడు తమ ఆందోళనను వ్యక్తంచేశారు

ప్రజాప్రతినిధులలో ఇతోధిక క్రమశిక్షణ అత్యావశ్యకమని ఆయన అన్నారు.

ప్రజాస్వామ్యంలో పౌరుడే సార్వభౌముడూ పరిపాలకుడు కూడానని అందులేత అతడే రంగంలో కృషిచేస్తున్నప్పటికీ ఆత్మసంయమనంతో ప్రవర్తించాలని డాక్టర్ రాధాకృష్ణ ఉద్బోధించారు.

స్వర్గీయ మోతీలాల్ నెహ్రూ చలరాతి పిగ్గి హోన్ని 1920 దశాబ్దిలాలంలో స్వరాజ్య పోరాట నాయకుడుగా ఆయన నిర్వహించిన వెస్టర్న్ కోర్స్‌లో నేడు రాష్ట్రపతి ఆవిష్కరించారు

సహనం పార్లమెంటరీ జాతిత్వం విషయంలో స్వర్గీయ మోతీలాల్ నెహ్రూ నెలకొల్పిన మహా తరహ సంప్రదాయాలను ప్రస్తావిస్తూ నేడు వివిధ రాష్ట్రాల శాసన సభలలో క్రమంగా సంభవిస్తున్న క్రమశిక్షణారాహిత్య ఉదంతాల వల్ల శాసన సభ్యులలో క్రమశిక్షణా నేడె లేనా అవసరమని తేలుతున్నదని ఆయన అన్నారు.

"మనం మన పట్ల అసహనంతో మెలగినా ఇతరుల పట్ల సహనంతో వ్యవహారించాలి" అని ఆయన అన్నారు.

విగ్రహ ఆవిష్కరణోత్సవానికి హాజరైన వారిలో ప్రధాని నెహ్రూ ఉపరాష్ట్రపతి డా॥ జాకీర్ హుస్సేన్ ముఖ్యులు.

స్వర్గీయ మోతీలాల్ ఆకసాన "మా నెహ్రూ కుటుంబీకులలో కడపటి నక్షత్రం" బొట్టుమిగిలిఉన్నదని తరహా మేము ఒటమిని అంగీకరించలేమని స్వాతంత్ర్య పోరాటంలో అంగీకరించలేమని అన్నట్టుగా పేర్కొంటూ ఆమహోన్నతుడు నెలకొల్పిన త్యాగం సేవాశక్తి అనే ఉదాత్త ఆదర్శాలను అనుసరించవలసిందిగా డా॥ రాధాకృష్ణ ఉద్బోధించారు

"దేశంలోని విచ్ఛిన్నకరశక్తులు పోకడలు తలెత్తటం గోదరించి నవ్వుడల్లా తమకు వ్యధ కలుగుతుందని దానికి కారణంగా కొన్ని సార్లు కులం, మరికొన్నిసార్లు మతం పేర్కొంటూ ఉంటారని మనం ఇతరులను ద్వేషించి వేసేదేది మత కాదు సహన అసహనాలనా ప్రవృత్తి అనేవే నా విశ్వాసానికి మూలాధారం" అని ఆయన వివరించారు.

ఆర్థిక వ్యత్యాసాలను తొలగించ [illegible] ఆవశ్యకతను పేర్కొంటూ [illegible] పిడలకు నడుమ నేడున్న [illegible] పూపుమాసి పోవాలనీ ఈ విషయంలో మనం సాధించే విజయంపైననే ప్రపంచం మనపై చెప్పే తీర్పు ఆధారపడి ఉన్నది. [illegible] ఆయన అన్నారు

"జాతికి సర్వస్వాన్ని ధారపోసిన త్యాగి"

స్వర్గీయ మోతీలాల్ నెహ్రూ జాతి శ్రేయస్సుకై తన ధనాన్ని సర్వస్వాన్ని ధారపోశారని అంటూ ప్రధాని నెహ్రూవైపు చూపుతూ "మనజవహర్ లాల్ స్వర్గీయ మోతీలాల్ ఈ దేశానికి సమర్పించిన కానుక లన్నిటిలోకి మహా తరమైనదని రాజకుమారిఅమృత్ కౌర్ అనగా సభలోని వారంతా హర్షధ్వానాలు చేసారు.

దేశంలోని వివిధ ప్రాంతాలలో జాతీయ సమైక్యతా కేంద్రాలను నెలకొల్పాలని హైదరాబాద్‌లో ఇప్పటికే అటువంటి కేంద్ర స్థాపితమైనదనీ మరి పెక్కింటికి నెలకొల్పాలని ఆమె సూచించారు.

ఈ సందర్భ నిమిత్తం ప్రత్యేకంగా రచించిన కవితను సుప్రసిద్ధ కవులైన సాగర్ నిజామి రామధారి సింహ "దినకర్" గానంచేసారు.

భారత సైనికులు చైనా గస్తీ దళాలపై కాల్పులు జరిపారట

పెకింగ్ రేడియో తాజా ఆరోపణ

టోక్యో. ఆగస్టు 26

భారత దళాలు చైనా గస్తీ సైనికులపై కాల్పులు జరిపి సరిహద్దు పరిస్థితిని మరింత విషమింప చేసారని పెకింగ్ రేడియో నేడు ఆరోపించింది.

ఈనెల 21 22 23 తేదీనలోగాల్వాన్ లోయలో భారత దళాలు చైనా భూభాగాన్ని అతిక్రమించి కాల్పులు జరిపినవని పెకింగ్ రేడియో ఆరోపించింది

నవచైనా వార్తాసంస్థ ప్రకటన

హాంగ్ కాంగ్. ఆగస్టు 21 రాయిటర్

నవచైనా వార్తాసంస్థ ఒక ప్రకటన జారీచేసూ భారత సైనికదళాలు చైనా భూభాగంలోకి చొచ్చుకొనివచ్చి భారత చైనా సరిహద్దు పై నవున్న చైనీయుల చౌకిలపై కాల్పులు జరిపాయని ఆరోపించింది.

గత వారంరోజులలో భారత సైనికదళాలు గాల్వాన్ నదీ లోయలోను పాంగాంగ్ సరస్సు ప్రాంతంలోను చైనా స్థావరాలపైన అనేకసార్లు కాల్పులు సాగించాయని చైనావార్తా సంస్థ పేర్కొంటున్నది.

ఆగస్టు 22న భారత సైన్యాలు గాల్వాన్ లోయలోని చైనా స్థావరానికి 220 గజాల దాపులోనికి వచ్చాయని పాంగాంగ్ సరస్సు దక్షిణ తీరాన మరొక చైనా స్థావరానికి సరఫరా రాకపోకలను నిలిపి వేశారని ఆ ప్రకటన అంటున్నది.

భారత సైన్యాలు ముందుకు కదలటంవల్ల పరిస్థితి చెడిపోయిందని కూడా ప్రకటన తెలుపుతున్నది.

నవ చైనా వార్తా సంస్థ భారత సైన్యాలు ముందుకు సాగిన సంఘటన వివరాలని క్రింది విధంగా తెలుపుతున్నది.

"గాల్వాన్ నదీ లోయలోని చైనా ప్రాంతంలోకి భారత సైన్యాలు ఆగస్టు 21 ఉదయం చొచ్చుకొని వచ్చి చైనా సరిహద్దు కాపలా గార్డులపైన రెండు కాల్పులు జరిపాయి.

ఆగస్టు 22 సాయంత్రం నలుగురు భారత సైనికులు చైనా స్థావరానికి 220 గజాల సమీపానికి వచ్చి రెండు కాల్పులు జరిపారు

ఆగస్టు 23 మధ్యాహ్నం పాంగాంగ్ సరస్సులో రెండు మోటారులోట్లపైన భారతసైనిక దళాలు గస్తీ తిరుగుతూ తొమ్మిది కాల్పులు జరిపారు.

మరుసటిరోజు మధ్యాహ్నం 30మంది భారత సైనికులు చైనా ప్రాంతంలోకి చొచ్చుకొనివచ్చి చైనా స్థావరానికి 450 గజాలు ముందుకువచ్చి గుంతలు తవ్వుకొని వాటిలో కూర్చున్నారు

కర్ణుక ధీనసిధిల్లీవర్గాల ఖండన

న్యూఢిల్లీ, ఆగస్టు 26 (యు యన్. ఐ.)

గాల్వాన్ లోయ, పాంగాంగ్ సరస్సుప్రాంతాలలో చైనా భూభాగాన్ని అతిక్రమించి చైనా సైనిక స్థావరాలపై భారతదళాలు కాల్పులు జరిపారనే పెకింగ్ తాజా ఆరోపణను భారత అధికారవర్గాలు నేడు ఇక్కడఖండించాయి.

గత వారంరోజులలోనూ చైనా స్థావరాలపై భారత దళాలు పెక్కుసార్లు కాల్పులు జరిపాయని ఆరోపించడంలో వాస్తవం లేదని అధికార ప్రతినిధి నేడు ఇక్కడ అన్నారు. లడఖ్ సరిహద్దువద్ద పరిస్థితి ఇంకా తీవ్రంగానే ఉన్నప్పటికీ భారత స్థావరాలపై చైనీయులు కాల్పులు మళ్ళీ జరపలేదని కూడా ఈ ప్రతినిధి తెలిపారు.

అనియా క్రీడోత్సవాల స్కోర్ బోర్డ్

దేశం	వాయింట్లు
జపాన్	149
ఇండోనేషియా	67
ఇండియా	29
ఫిలిప్పైనులు	28
థాయ్‌లాండ్	24
మలయా	23
పాకిస్తాన్	22
సిలోన్	8
సింగపూర్	6
కొరియా	4
హాంకాంగ్	2
బోర్నియో	2
కాంబోడియా	1

వివరాలు (స్థానిక వేళలో)

కేరళ ఆరోగ్యమంత్రి (శ్రీ) వేలప్పన్ కాలధర్మం

తిరువేంద్రం ఆగస్టు 26 యు.యన్.ఐ

కేరళ రాష్ట్ర ఆరోగ్య శాఖామంత్రి వి. కె. వేలప్పన్ నేటి ఉదయం ఇక్కడికి 64 మైళ్ళ దూరాన ఫిలారులో మరణించారు.

శ్రీ వేలప్పన్ వయస్సు 64 సంవత్సరాలు ఈ యనకు భార్య. ఎనిమిది మంది సంతాన ఉన్నారు.

ఉదయం ఇక్కడి నుండిఅంబాలపుజా పూడామన్ బయలేరి చాలా వెళ్ళే వరకు గుండెనొప్పి వచ్చినదని సమీప ఆస్పత్రికి తీసుకొని వెళ్తుండగా మరణించారని తెలుస్తున్నది.

వేలప్పన్ 63జన్మదినోత్సవం నిన్న నే జరిగింది. ఆయన తన మిత్రుడుడాక్టర్ నివరామన్ వాయర్ తో కలిసి దేవరావం తెనావద్దకు వెళ్ళవలసి రెండుమూడు సార్లు దగ్గి బాధపడారని వెంటనే ఆయనకు అక్కడి ఒకటిన్నర ఎకరాంగు దూరాన ఉన్న పాలెక్కు హాస్పటల్ లో తీర్చగా వైద్య సహాయం అందించిన తరువాత 10 నిమిషాలకు సంతాపద ఆస్పత్రిలో మరణించారని డాక్టర్ శివరామన్ వాయర్ తమ విలేఖరికి తెలిపినట్టు పి.టి.ఐ వ్రాస్తున్నారు.

అంత్యక్రియలకు మృత దేహాన్ని ఆయన స్వగ్రామమైన వాయికొం తీసుకవెళుతున్నారు.

ముఖ్యమంత్రి పట్టంతాను పిళ్ళై తిరువేంద్రంలో ఉన్న ఇతర మంత్రులు వేలప్పన్ కుటుంబ సభ్యులు కారులో బయలేరి వాయికొం వెళ్ళారు

మరణవార్త తెలియగానే తిరువేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలపై ఎగురుతున్న జాతీయ పతాకాలు సగానికి దించివేయబడినవి

వేలప్పన్ మరణవార్త తమను చలించివేసిందని కాంగ్రెస్ పక్షాధ్యక్షుడు అలెగా డర్ ప్రారంభించారో అన్నారు.

వలయప్పన్ బలాసమర్థుడైన ప్రజాసేవకుడూ చాలా మితవాది నిరాడంబరుడూనని పేర్కొంటూ కాంగ్రెస్ పక్షాధ్యక్షుడు ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు.

వేలప్పన్ అకాల మరణం రాష్ట్రానికే కాక వ్యక్తిగతం తనకు కూడా నష్టాన్ని వాటిల్లజేసిందనిఆయన పేర్కొన్నారు

అంత్యక్రియలు

సివిల్ మిలిటరీ గౌరవాలతో శ్రీ వేలప్పన్ భౌతిక కాయానికి నేటి రాత్రి యిక్కడ అంత్యక్రియలు జరిగాయి.

భౌతిక కాయాన్ని ఊరేగింపుగా శ్మశాన వాటికకు తీసుకు వెళ్ళారు.

ముఖ్యమంత్రి శ్రీ పట్టం థాను పిళ్ళై యితర మంత్రులు ఊరేగింపు ముందు భాగంలో నడిచారు. పలువురు అధికారులు అధికారి ప్రముఖులు ఊరేగింపులో పాల్గొన్నారు

వేలప్పన్ భౌతిక కాయాన్ని తివ్ల పతాకాలతో అలంకరించి పుష్పాలు అమర్చిన శకటంలో శ్మశాన వాటికకు ఊరేగింపుగా తీసుకు వెళ్ళారు

కేరళ గవర్నర్ శ్రీ వి. వి. గిరి ఇరవుని శ్రీ వేలప్పన్ భౌతిక కాయానికి పుష్పగుచ్ఛాలు వుంచారు

కేరళ ప్రభుత్వం నేడు రేపు రెండు రోజులు రాష్ట్రమంతటా సంతాప దినాలుగా ప్రకటించింది.

'ఆతిథ్య మర్యాద భారతీయ ధర్మం'

మంత్రి శ్రీ ఆలపాటి అభిభాషణ

(1)

విజయవాడ రహదారి బంగళా కొత్త బ్లాక్‌కు శంకుస్థాపన

[ఆంధ్రభూమి ప్రతినిధి]
విజయవాడ ఆగస్టు 26

ఇతరవట్టణాలు పరిశీలనకు వచ్చిన బాటసార్లకు అతిథి సౌకర్యాలను కలగజేసే సాంప్రదాయం మన దేశంలో అనాదిగా చివస్తున్నదనీ ఈ ఉద్దేశ్యంతోనే ఆరోజుల్లో మహారాజులు, జమీందారులు సత్రాలను మొదలైన వాటిని నిర్మించారని ఆంధ్ర ప్రభుత్వ స్థానిక స్వపరిపాలనా శాఖామంత్రి శ్రీ ఆలపాటి వెంకటరామయ్య పేడికక్కడ అన్నారు.

విజయవాడలో మునిసిపల్ రహదారి బంగళాలో అదనంగా ఒక కొత్త బ్లాకుకు శంకుస్థాపన చేస్తూ ఆయన పై విధంగా అన్నారు.

దేశం అభివృద్ధి అవుతున్నందున యాత్రికులకు యిటువంటి అధునాతనమైన సౌకర్యాలు మేలుగ కలుగడం అవసరమయిందని అంతేగాక ప్రస్తుతం దేశంలో జరుగుతున్న అభివృద్ధి దృష్ట్యా గ్రామీణ ప్రజలకు పట్టణాలు కేంద్రాలుగా ఉంటున్నాయని కనక విజయవాడ వంటి పట్టణంలో యింకా బాటసారుల అతిథి గృహాల నిర్మాణం అవసరమని కూడా ఆయన అన్నారు.

పూర్వకాలంలో రాజులు జమీందారులు చేపట్టిన ఈ పనులను నేడు ప్రజాసేవకులు నిర్వహించడం ఎంతో హర్షించదగిన విషయమని అన్నారు.

ఈ సందర్భంలో ఏర్పాటైన సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ జి. యస్. రాజు మాట్లాడుతూ యాత్రికులకు చేసే సౌకర్యాలపై వేసే పన్నుల ప్రాధాన్యం ఆధారపడి ఉందనీ, ఎయిర్ కండిషన్ సౌకర్యాలను కూడా ఈ భవనాలలో ఏర్పాటు చేయాలనీ తాము కోరుతున్నామని అన్నారు.

అనంతరం మునిసిపల్ కమీషనర్ తమ నివేదికను చదువుతూ ప్రస్తుతం రు. 28000 ల అంచనాలో పథకాలను రూపొందించడం జరిగిందని ఈ బంగళా మీద ఒక అంతస్తు నిర్మాణాన్ని కూడా తలపెట్టటం జరిగిందని అన్నారు. మునిసిపల్ ఇంజనీరు శ్రీ కె. నరసింహారావు వందన సమర్పణంగావించారు.

తాడేపల్లిగూడెం వద్దలమ్మస్టాండ్‌ను ఉన్న చోటులోనే ఉంచాలని అర్థిస్తూ తాడేపల్లిగూడెం రైలు బస్సు ప్రయాణీకుల సంఘ కార్యదర్శి శ్రీ ఎద్దనపూడి సూర్యనారాయణ మంత్రికి ఒకవిజ్ఞప్తిని సమర్పించారు.

అనంతరం ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఉద్యోగుల సంఘంవారు సమర్పించిన విజ్ఞప్తికి మంత్రి సమాధానమిస్తూ మెమోరాండంలోని అభ్యర్థన అన్నిటినీ ప్రభుత్వం పరిశీలిస్తుందనీ విధి నిర్వహణలో ఉద్యోగుల దగ్గరనుంచి మంత్రివరకూ అందరికీ కార్యత ఉన్నదనే విషయాన్ని పరిశీలించాలని వారికి విజ్ఞప్తి చేశారు. మున్సిపాలిటీలో కమిషనర్ కార్యదక్షతకన్నా రెవెన్యూ ఇన్‌స్పెక్టరు కార్యతలు చాలా ముఖ్యమైనవనీ అన్నిశాఖలలోనిఉద్యోగులు పరస్పరం సహాయ సహకారాలు చేసుకోటానికి కృషిచేయాలని ప్రజాస్వామిక ప్రభుత్వంలో మనఃపరం ప్రజలనిధులపై జీవిస్తున్నామని గుర్తించుకొని తమవిధి నిర్వహణలను అత్యంత జాగరూకతతో నిర్వహించాలని ఆయన అన్నారు.

ఇటువంటి సమావేశాలవల్ల ఒకరి కష్టాలనొకరు అర్థం చేసుకొని సమన్వయ పరిష్కరించు కోవడానికి అవకాశాలు కలుగుతాయనికూడా ఆయనఅన్నారు.

గౌలిగూడాలో దొంగతనం

ఆంధ్రభూమి ప్రతినిధి
హైదరాబాద్. ఆగస్టు 26

నిన్న రాత్రి గౌలిగూడాలో ఒక ఇంటిలోకి దొంగ డెయిన్ గొట్టం ద్వారా ప్రవేశించి వెయ్యి రూపాయల విలువచేసే బంగారు వెక్కెస్ కొన్ని వస్త్రములను దొంగిలించినట్లు తెలుస్తున్నది.

ఇంజనీరింగ్ డిగ్రీ పొందిన నాన్ మెట్రిక్యులేట్

బరోడ ఆగస్టు 26 [పి. టి. ఐ.]

ఒక అమెరికన్ యూనివర్శిటీ మంచి ఇంజనీరింగులోమాస్టర్ డిగ్రీపొందినప్పటికి తాను ఇంకా నాన్ మెట్రిక్యులేట్ నేనని కేంద్రమంత్రి శ్రీ ఎస్. కె. డే నేడు ఇక్కడ అన్నారు.

మెట్రిక్యులేషన్ ప్యాసవకుండానే వయి వేటుగా కాలేజివరీక్షలు ప్యాసయి సర్టిఫికెట్ పొందడానికి అమెరికా వెళ్ళానని. ఇదే ఈ వాడు భారత దేశంలో ముఖ్యమని ఆయన అన్నారు.

ఇక్కడ యం. యస్. యూనివర్శిటీలో సహకార శాఖ భవనానికి శంకుస్థాపనం చేస్తూ శ్రీ డే పై విధంగా అన్నారు.

ఆంధ్రబ్యాంకు సుల్తాన్ బజారుల మధ్యరోడ్డు

విశాలం చేయడానికి కార్పొరేషన్ స్థాయీసంఘ సమావేశ నిశ్చయం

ఆంధ్రభూమి ప్రతినిధి
హైదరాబాద్, ఆగస్టు 26

ఆంధ్రబ్యాంకు నుండి సుల్తాన్ బజారు వరకుగల రోడును వెడల్పు చేయడానికి నిన్న యిక్కడ సమావేశమైన హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ స్థాయీసంఘం నిశ్చయించింది. దీనికి రు. 20 600లు ఖర్చు కాగలదని అంచనా. టాంకుబండ్ నుండి బషీర్ బాగ్ మీదుగా అఫ్‌జల్ గంజ్‌కు ఆబిడ్స్ మొఘలాజాహీ మార్కెట్ ఉస్మాన్ గంజ్ విద్యుదయిబర్ బజార్ లగుండా పోయే రోడును కూడా వెడల్పు చేయడానికి నిశ్చయించారు. కార్పొరేషన్ తల పెట్టిన వివిధములైన కాంట్రాక్టుపనులనుకూడా ఆమోదించారు.

అస్సాం రాష్ట్రంలో వరదల బీభత్సం

గౌహతి ఆగస్టు 23 [పి.టి.ఐ.]

పొంగి ప్రవహించిన బ్రహ్మపుత్రా నది నిటిమట్టం గత 24 గంటలలోను మరొక 4 అంగుళాలు తగ్గినట్టు నేడిక్కడ తెలుస్తున్నది. వరదమట్టంలో మొన్నటిదినం దాదాపు మూడు అంగుళాలు పైగా తగ్గుముఖం పట్టింది. ప్రస్తుతం బ్రహ్మపుత్రానది నిటిమట్టం 166.76 అడుగులు ఉన్నది. అయితే ప్రమాదపు గుర్తు మాత్రం 160 అడుగుల వద్దనే ఉన్నది.

వందలమంది ప్రజలు నిరాసితులైన సంఘటన

గోలపరాజిల్లాలో వరదలు తగ్గుముఖం పట్టినప్పటికీ పట్టణము మూడింట రెండు వంతులు ఇంకా జలమయంగానే ఉన్నదని జిల్లా ప్రచార శాఖాధికారి మండివచ్చిన తంతిబార్తా తెలుపుతున్నది. మహాన అయి నదుల మూలంగా గోలపరా జిల్లాలో వందలమంది ప్రజలు నిర్వాసితులైనారు. మరిగల, మరిఖల పర్వతమూలంలోను ప్రభుత్వం ఏర్పాటు చేసిన శిబిరాలలోను వరద బాధితులు తలదాచుకొంటున్నారు. వరద బాధిత ప్రాంతాలన్నిటికి ఆహార పదార్థాలను పంపుకొని ప్రభుత్వోద్యోగులు పరుగెత్తారు. పాడనష్టం సంభవించినట్టు మాత్రం ఇంతవరకు గోలపరా జిల్లానుండి వార్తలేమీ రాలేదు.

ఇతర జిల్లాలలో సహాయక చర్యలు

కమరుప్, నౌగాంగ్ జిల్లాలలో వరదబాధితుల సహాయం వారిని రక్షించేందుకు సైనికులు గెరంటుంన్న చర్యలను అస్సాం-పాంత సైనికాధికారి జనరల్ యమ్. యస్. ప్రధానియా పర్యవేక్షించారు.

నౌగాంగ్ జిల్లాలోని జాగరోడి కూడాయిల్ గొట్టాలు నీళ్ళలోమునిగి పోయినందున అయిల్ సరఫరా నిలుపు దేశారు. గౌహతి నూనె శుద్ధి కార్మాగారం నిలవలకు ఉపయోగించే పని చేస్తున్నది. సాయంత్రం 4 గంటలకు గౌహతిలో బ్రహ్మపుత్రానది నిటిమట్టం ప్రమాద స్థాయినిమించి దాదాపు 7 1/2 అడుగులు ఉన్నదల్లా 6 1/2 అడుగులకు తగ్గింది.

ఇతర ప్రాంతాలలో సైనిక సహాయానికి అభ్యర్థన

బ్రహ్మపుత్రా దరిదాపున ఉన్న ఉపనదులన్నీ కూడా పొంగి ప్రవహిస్తున్నట్లు ఇక్కడికి వార్తలు అందాయి ఈ ప్రాంతములలో కూడా వరద బాధితులకు తోడ్పడేందుకు సైనిక సహాయం కోరబడింది.

ఈశాన్య సరిహద్దు మంగళదాయి సబ్ డివిజన్లలో దాదాపు 10 వేలమంది నిరాశ్రయులైనారు.

గోహపూర్, కళింగపూర్ మౌజాలలో అనేక గ్రామాలు జలమయమైనవని కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కాంత శర్మ తెలియజేశారు.

సదిరిలో ఏర్పాటుచేసిన సహాయశిబిరాలలో 4 వేలమంది వరద బాధితులు తలదాచుకొన్నారు. ఈశాన్యపూర్ సబ్ డివిజన్‌లో పెద్దసంఖ్యలో పశువులన్నీ వరదలలో కొట్టుకొని పోయినవి.

వరదబాధితుల మృతి

నాగ్‌పాగర్ జిల్లాలో ఉధృతంగా ప్రవహించిన వరదలో మునిగి గత వారం ప్రారంభంలో నలుగురు మరణించారు.

ప్రవాహంలో కొట్టుకొని పోతున్న పశువులను రక్షించటానికి ప్రయత్నించి దారుణమరణానికి గురైన కామోలా నివాసి కూడా వారిలో ఒకరిని అధికార వార్తలు తెలుపుతున్నది.

అస్సాం ఎగువ జోన్‌లో సహాయక చర్యలన్నింటిని నిలాయిన్ జిల్లా కమీషనర్ పర్యవేక్షిస్తున్నాడు. వరదల వలన జరిగిన నష్టాన్ని అంచనావేసి బాధితులకు సహాయం చేయటానికి డిప్యూటీ కమిషనర్‌తో కలిసి ఈయన సుబరీ జిల్లాకు వెళ్లారు.

సహాయక చర్యలు

నిర్మానుష్య ప్రదేశాలలో ఉన్నటువంటి జాతీయ కుటుంబాలకు నూరు మనుగుల బియ్యం కరగలు పప్పు వగైరా వంచివెట్టారు.

అంగోలా విప్లవకారులకు సైనిక శిక్షణ

కాంగోలో శిబిరం ఏర్పాటు

బిలోపాల్డ్ విల్ ఆగస్టు 26

అంగోలాలో పోర్చుగల్ సైనికులతో పోరాడేందుకు శిక్షణ పొందటానికి 24 మంది ఆఫ్రికాయుల నాయకత్వంలో ఉన్నటువంటి దాదాపు 2 వందలమంది సైనికులు కాంగోలో ఒక శిబిరాన్ని నెలకొల్పుతున్నారు. ఈ ఆఫ్రికాయులందరికి ఆఫ్రికాయా జాతీయ విమోచనోద్యమ సైనికులు గెరిల్లా యుద్ధంలో తీర్పుదుమ యిలాడు.

థిస్వెల్లికి బాధ్రి మైళ్ళ దూరంలో వేమారుమూల పొదలలో ఏర్పాటు చేయబడిన ఈ శిబిరం అంగోలా జాతీయ విమోచనోద్యమ సైనికులకు ఇచ్చి వేయబడింది.

అంగోలా సైనికులకు ఉన్నటువంటి తుపాకులను లేక ఆకువచ్చ రంగు దుస్తులను ధరించి యున్నట్లు ఈ సైనికులు గడ్డితో తనుగుడారాలనుఏర్పాటు చేసుకొంటున్నారు వారికి కావ్యాలపరంగా ఉన్న సంబంధమల్లాంకపోర్చుబుల్ రేడియో మాత్రమే కాని దుస్తులను ధరించిన ఆఫ్రికాయులకు విస్ఫోటనమాత్రం ఉన్నవి కాని వారి వద్దవులను మాంచిచే గుర్తులు లేవు.

పశ్చిమ రాజ్యాల బెర్లిన్ ఆక్రమణ చట్ట విరుద్ధం

తూర్పు జర్మనీ ప్రభుత్వం వ్యాఖ్య

బెర్లిన్. ఆగస్టు 26 [పి. పి.]

పశ్చిమ రాజ్యాల బెర్లిన్ ఆక్రమణ చట్టవిరుద్ధమైనదిగా పేర్కొంటూ బెర్లిన్ పై వాటికు రాజ్యాల అప్పందానికి పశ్చిమ దేశాలు స్వస్తిచెప్పాయని తూర్పు జర్మనీ ప్రభుత్వం నేడు అన్నది.

పశ్చిమ రాజ్యాల బాంబు ఆగస్టు 23 తేదీన మాస్కోకు పంపిన లేఖపై తూర్పు జర్మనీ విదేశాంగ ప్రతినిధి వ్యాయశాఖ ప్రధానాధికారి మైఖేల్ కోల్ బాధ్యతనిస్తూ తూర్పు జర్మనీ అధికార వార్తా సంస్థకు ఈ క్రింది విధంగా ఒక ప్రకటన పంపారు.

మూడు పశ్చిమ రాజ్యాలు స్వయం నిర్ణయాలతో తమకు కావలసిచ్చగా బెర్లిన్‌లో స్థాపించిన ప్రభుత్వాన్ని బాన్‌లోని తమ రాయబారుల యజమాన్యం క్రింద ఉంచటానికి చేసే ప్రయత్నాలవల్ల తూర్పు జర్మనీ దాని రాజధానికి వంచలంచించి వ్యవహారాలలో ఎట్టి మార్పురాదు

తూర్పుజర్మన్ సరిహద్దు పోలీసుల కాల్పులు

బెర్లిన్, ఆగస్టు 26 (రాయిటర్)

ఒక తూర్పుజర్మనీ దేశస్థుడు ఉభయ పార్శ్వాలకూ మధ్యగల 100 గజాల వెడల్పునున్న సరిహద్దు శాలువను ఈదుతూ అమెరికా ఆక్రమిత పార్శ్వానికి చేరుకోవడానికి ప్రయత్నించగా తూర్పు జర్మనీ ప్రభుత్వం నేడు అన్నది.

పశ్చిమ రాజ్యాల బాంబు ఆగస్టు 23 తేదీన మాస్కోకు పంపిన లేఖపై తూర్పు జర్మనీ విదేశాంగ ప్రతినిధి వ్యాయశాఖ ప్రధానాధికారి మైఖేల్ కోల్ బాధ్యతనిస్తూ తూర్పు జర్మనీ అధికార వార్తా సంస్థకు ఈ క్రింది విధంగా ఒక ప్రకటన పంపారు.

మూడు పశ్చిమ రాజ్యాలు స్వయం నిర్ణయాలతో తమకు కావలసిచ్చగా బెర్లిన్‌లో స్థాపించిన ప్రభుత్వాన్ని బాన్‌లోని తమ రాయబారుల యజమాన్యం క్రింద ఉంచటానికి చేసే ప్రయత్నాలవల్ల తూర్పు జర్మనీ దాని రాజధానికి వంచలంచించి వ్యవహారాలలో ఎట్టి మార్పురాదు

పశ్చిమ రాజ్యాల బెర్లిన్ ఆక్రమణ చట్ట విరుద్ధం

తూర్పు జర్మనీ ప్రభుత్వం వ్యాఖ్య

బెర్లిన్. ఆగస్టు 26 [పి. పి.]

పశ్చిమ రాజ్యాల బెర్లిన్ ఆక్రమణ చట్టవిరుద్ధమైనదిగా పేర్కొంటూ బెర్లిన్ పై వాటికు రాజ్యాల అప్పందానికి పశ్చిమ దేశాలు స్వస్తిచెప్పాయని తూర్పు జర్మనీ ప్రభుత్వం నేడు అన్నది.

పశ్చిమ రాజ్యాల బాంబు ఆగస్టు 23 తేదీన మాస్కోకు పంపిన లేఖపై తూర్పు జర్మనీ విదేశాంగ ప్రతినిధి వ్యాయశాఖ ప్రధానాధికారి మైఖేల్ కోల్ బాధ్యతనిస్తూ తూర్పు జర్మనీ అధికార వార్తా సంస్థకు ఈ క్రింది విధంగా ఒక ప్రకటన పంపారు.

మూడు పశ్చిమ రాజ్యాలు స్వయం నిర్ణయాలతో తమకు కావలసిచ్చగా బెర్లిన్‌లో స్థాపించిన ప్రభుత్వాన్ని బాన్‌లోని తమ రాయబారుల యజమాన్యం క్రింద ఉంచటానికి చేసే ప్రయత్నాలవల్ల తూర్పు జర్మనీ దాని రాజధానికి వంచలంచించి వ్యవహారాలలో ఎట్టి మార్పురాదు

విజ్ఞాన విశేషాలు

ఆదర్శప్రాయమైన విమానం

విమానాలు ఈరోజులో హెచ్చు పరిమాణాలకు గురియగుట పరిపాటి అయి ది. దీనికి కారణం అత్యంతవేగం గలజెట్ విమానాలు దిగేటప్పుడు పెకి లేచేటప్పుడు తీసుకొనే సమాధానాంతరంగా ఉండడమే. శీర్షములుగా దిగి వాలేటప్పుడు పరిమాణాలు తగ్గడమనే పరిస్థితులు అభిప్రాయ పడుకున్నారు. ఈవిషయంలో పరిశోధకవ్యాప్తి ప్రపంచ మంతటా ప్రచురితం సాగుతున్నది. పశ్చిమ జర్మనీ కూడా ఈరంగంలో ఇతోధిక కృషి చేస్తున్నది. ఎఫ్. డబ్ల్యు. 260 నమోనా నొక దానిని ఈ సందర్భంలో రూపొందించారు వెర్నెమెన్‌లో ఉన్న హాకేల్ సంస్థ ఇందుకు తోడ్పడింది.

వర్గీయాత వైమానికయంత్రశాస్త్రవేత్త గెర్హార్డ్ ఎగ్గెర్స్ వెర్నెమెన్ సంస్థలో పనిచేస్తూ పై చెప్పిన నమోనా రూపొందించారు శీర్షములలో పైకి లేచి క్రిందికిదిగు విమానాలకు మంచి భవిష్యత్తు గలదని పేర్కొన్నారు. దీనికి కారణం విమానం పైకి లేవడానికిగాని క్రిందికి దిగడానికిగాని విమానాశ్రయ లో మైళ్ళకొద్దీ దౌడుమార్గం రన్ వే అవసరంలేదు. అత్యవసర పరిస్థితులలో ఎక్కడపడితే అక్కడదిగవచ్చును. క్షితిజ సమాంతరంగా దిగే ఎగిరే విమానాలు ఎక్కువ వేగంతో పోవడంవల్ల ప్రమాదం నుండి తప్పించుకునే అవకాశం తక్కువ శీర్షములుగా పైకి ఎగిరే దిగే విమానాల విషయంలో ఈసమస్య లేదు. ఎఫ్. డబల్ యు 260 నమోనా విమానం ఒకటి ప్రదర్శనార్థం తయారు చేసి వోల్వోవోర్షలోని విమానాల ప్రదర్శనలో చూపించారు. ఈ సందర్భంలో ఎగ్గెర్స్ మాట్లాడుతూ మనకు కావల్సిన తత్ద్రవ్యనిధులు లేవు. పైగా ఇంజనుల కొరత కూడా ఉన్నదన్నారు. ఈ విమానానికి ముప్పై ఆరు వందలకిలో పౌనుల ఒత్తిడిగల పంప్‌జెట్ ఇంజనులు కావాలి విమానం చక్కటానికి ఇటూ విగిచవడి ఉంటాయి. కాళ్ళాకృతిగా ఇంజనులు పాటి బరువుకు పదిహేను రెట్టు ఒత్తిడిని ఉత్పత్తి చేస్తాయి. ఇటు పదిలేసే ఇంజనులు ఇప్పుడు తయారుగా లేవు. ఉత్పత్తి చేయటానికి రెండేళ్లు పడుతుంది. ఎఫ్. డబల్ యు. 260 విమానం ఆకాశంలో వేగం సుమారు గంటకుతొమ్మిది వందల ఆరువై కిలోమీటర్లు ఉంటుంది. ఎనభై ఐదు నుండి కూర్చోడానికి అవకాశం ఉంది. రెండువేల మైళ్ళు మధ్యదూరంగల రెండు స్థలాల మధ్య పయనించి ఎక్కువ దిగకుండా ఎగుచు తుంది హెలికాప్టర్లు కూడ శీర్షములుగానే పైకి ఎగరడం క్రిందికి దిగడం చేస్తాయి. కాని దాదాపుగా ఈ క్రొత్త నమోనా ఎఫ్. డబల్ యు 260 విమానం అనేక మెలుకువలు కలిగిఉంది. 1970 వాటికి ఇట్టి విమానం ఆకాశంలో ఉండవచ్చును.

ఈ రకం విమానాల్ని బాడకంలోనికి తీసుకురావడానికి సుమారు ఇరవై కోట్ల డాలర్ మార్కులు కావాలి. యునైటెడ్ స్టేట్సులోనుగేట్ విగ్‌టవ్ లోను హాన్సులోను ఇట్టి పరిశోధనాలను ప్రభుత్వ విద్యాసంస్థలు అభివృద్ధి పరుచుకున్నారు. ఈవిషయంలో పరిశోధకవ్యాప్తి ప్రపంచ మంతటా ప్రచురితం సాగుతున్నది. పశ్చిమ జర్మనీ కూడా ఈరంగంలో ఇతోధిక కృషి చేస్తున్నది. ఎఫ్. డబ్ల్యు. 260 నమోనా నొక దానిని ఈ సందర్భంలో రూపొందించారు వెర్నెమెన్‌లో ఉన్న హాకేల్ సంస్థ ఇందుకు తోడ్పడింది.

వర్గీయాత వైమానికయంత్రశాస్త్రవేత్త గెర్హార్డ్ ఎగ్గెర్స్ వెర్నెమెన్ సంస్థలో పనిచేస్తూ పై చెప్పిన నమోనా రూపొందించారు శీర్షములలో పైకి లేచి క్రిందికిదిగు విమానాలకు మంచి భవిష్యత్తు గలదని పేర్కొన్నారు. దీనికి కారణం విమానం పైకి లేవడానికిగాని క్రిందికి దిగడానికిగాని విమానాశ్రయ లో మైళ్ళకొద్దీ దౌడుమార్గం రన్ వే అవసరంలేదు. అత్యవసర పరిస్థితులలో ఎక్కడపడితే అక్కడదిగవచ్చును. క్షితిజ సమాంతరంగా దిగే ఎగిరే విమానాలు ఎక్కువ వేగంతో పోవడంవల్ల ప్రమాదం నుండి తప్పించుకునే అవకాశం తక్కువ శీర్షములుగా పైకి ఎగిరే దిగే విమానాల విషయంలో ఈసమస్య లేదు. ఎఫ్. డబల్ యు 260 నమోనా విమానం ఒకటి ప్రదర్శనార్థం తయారు చేసి వోల్వోవోర్షలోని విమానాల ప్రదర్శనలో చూపించారు. ఈ సందర్భంలో ఎగ్గెర్స్ మాట్లాడుతూ మనకు కావల్సిన తత్ద్రవ్యనిధులు లేవు. పైగా ఇంజనుల కొరత కూడ ఉన్నదన్నారు. ఈ విమానానికి ముప్పై ఆరు వందలకిలో పౌనుల ఒత్తిడిగల పంప్‌జెట్ ఇంజనులు కావాలి విమానం చక్కటానికి ఇటూ విగిచవడి ఉంటాయి. కాళ్ళాకృతిగా ఇంజనులు పాటి బరువుకు పదిహేను రెట్టు ఒత్తిడిని ఉత్పత్తి చేస్తాయి. ఇటు పదిలేసే ఇంజనులు ఇప్పుడు తయారుగా లేవు. ఉత్పత్తి చేయటానికి రెండేళ్లు పడుతుంది. ఎఫ్. డబల్ యు. 260 విమానం ఆకాశంలో వేగం సుమారు గంటకుతొమ్మిది వందల ఆరువై కిలోమీటర్లు ఉంటుంది. ఎనభై ఐదు నుండి కూర్చోడానికి అవకాశం ఉంది. రెండువేల మైళ్ళు మధ్యదూరంగల రెండు స్థలాల మధ్య పయనించి ఎక్కువ దిగకుండా ఎగుచు తుంది హెలికాప్టర్లు కూడ శీర్షములుగానే పైకి ఎగరడం క్రిందికి దిగడం చేస్తాయి. కాని దాదాపుగా ఈ క్రొత్త నమోనా ఎఫ్. డబల్ యు 260 విమానం

రెండు వర్గాల మధ్య ఘర్షణలో ఇద్దరి మృతి

రాంకోట్ ఆగస్టు 26

మొన్న గురువారంనాటి రాత్రి జహామాడ్ జిల్లాలో వెర్వాల్ కు 24 మైళ్ళ దూరంలో ఉన్న బిల్ సార్ గ్రామంవద్ద రెండు వర్గాల మధ్యజరిగిన ఘర్షణలో ఇద్దరు మరణించారని ఇతరులకు గాయాలు తగిలాయని ఇక్కడికి చేరిన వార్తల వల్ల తెలుస్తున్నది. ఒక కేసులిని తుపాకీ కాల్చివేయడాన్ని పురస్కరించుకొని ఈ సంఘర్షణ ప్రారంభమైంది.

హుబ్లీలో కార్పొరేషన్ కాంగ్రెస్‌పార్టీ స్థాపన

హుబ్లీ, ఆగస్టు 26 [పి. టి. ఐ]

ఇక్కడ కొత్తగా ఏర్పాటైన హుబ్లీ ధర్వార్ కార్పొరేషన్ పక్షులు కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీని ఒక దానిని నిన్న ఇక్కడ స్థాపించారు.

డాక్టరు వి. వి. తెగ్గిమణి నాయకులుగానూ, వి. కె. కమలాను కార్యదర్శిగానూ ఎన్నికైనారు.

కొత్తగా స్థాపించిన నగర కార్పొరేషన్ అభివృద్ధికి పక్షులందరూ కృషి చేయాలని జిల్లా కాంగ్రెస్ సివిక్ కోర్డు తరపున పక్షులకు ఏర్పాటుచేసిన విందులో ప్రసంగిస్తూ, అధ్యక్షుడు శ్రీ హుల్లి కెరి అన్నారు.

యల్. ఇ. సి. ఉద్యోగుల ప్రదర్శనలు

పూనా, ఆగస్టు 26 [పి.టి.ఐ.]

అఖిల భారత భీమా ఉద్యోగుల యూనియన్ ఆదేశాల ప్రకారం పూనా డివిజను భీమాఉద్యోగులు నిన్న కోర్కెల దినాన్ని జరిపారు.

సాయంత్రం నిలక్ స్మారక మందిరంలో సమావేశం ఏర్పాటు చేసి భీమా ఉద్యోగుల సమస్యలను కోర్కెలను అధికారుల దృష్టించి బాటి విషయమై ఒక అంగీకారానికి రావటానికి తగిన సంకేతాలను పెంటవేసేపనాటు చేయాలని తీర్మానించారు.

మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధానకార్యదర్శి శ్రీ బి. యన్. కాలహంస శ్రీ దత్తాదేశ్ ముఖ్ లు కూడా సమావేశంలో ప్రసంగించారు.

ఆగస్టు 31 న ట్రినిడాడ్-టొబాగో స్వాతంత్ర్యావతరణ

వెస్టిండీస్‌లోని బ్రిటిష్ అధీన ప్రాంతము ట్రినిడాడ్-టొబాగో ఆగస్టు 31 వ తేదీన స్వాతంత్ర్యం లభించుతుంది. స్వాతంత్ర్యోత్సవ వేడుకలకు రాజప్రతినిధిగా బ్రిన్సెస్ రాయల్ హాజరవుతారు.

ట్రినిడాడ్ టోబాగో స్వాతంత్ర్యానికి ఒక ప్రాముఖ్యం ఉన్నది. ప్రజాస్వామిక రాజకీయ వ్యవస్థలకు పట్టాలు చేసి అక్షరంగా బాయక్‌గా రూపొందించి ప్రజా సౌకర్యాలను ఎక్కువ రెయడం ద్వారా తన ఆర్థిక ప్రాంతాలకు స్వాతంత్ర్యం లభించేయాలనే విధానమును వెస్టిండీస్‌లో బ్రిటన్ అనులు జరపడం ఇంతటితో పూర్తి అవుతుంది. స్వాతంత్ర్య పాలనలో ట్రినిడాడ్-టొబాగోకు బ్రిటిష్ ఆర్థికసహాయమూ సాంకేతిక సహాయమూ కొడ్వడనవి.

స్వాతంత్ర్యం ఎప్పుడు లభించవలెయ్యాలి? స్వతంత్ర రాజ్యాంగం ఏవిధంగా ఉండాలి? అనే అంశములపై మే-జూన్‌లలో లండన్‌లో జరిగిన సమావేశం ట్రినిడాడ్-టొబాగో ప్రతినిధి వర్గానికి, బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధులకు ఒప్పందము కుదిరింది. కామన్ వెల్త్‌లో తమ దేశమునకు పూర్తి సభ్యత్వము విషయంలో బ్రిటిష్ ప్రభుత్వము తమను సమర్థించవలెనని ఈ సమావేశంలో ట్రినిడాడ్-టొబాగో ప్రతినిధులు కోరినారు. సంతోషకరమైన సమస్యానని మాట ఇచ్చినది. బ్రిటిష్ ప్రభుత్వము.

పార్లమెంటరీ విధానము- సమితమైన పార్లమెంటరీ అమాత్యజ్ఞులైన ఉద్యోగులతో స్వాతంత్ర్యమును పొందుతున్నది. ట్రినిడాడ్-టొబాగో మంత్రిమండలి ప్రభుత్వము 1959 లో అమలోనికి వచ్చినప్పటి నుంచి చాలావరకూ దేశ పరిపాలనా వ్యవహారాన్ని ప్రజాప్రతినిధులే నిర్వహించుతున్నారు

వ యోజన వోటింగ్ హక్కు 1946 లో అమలు చేసినది పెద్దలకు 1950 లో అమలులోనికి వచ్చినది రాజ్యాంగం ప్రకారం ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ లెజిస్లేటివ్ కౌన్సిల్ లలో ప్రజా ప్రతినిధులు నిర్ణయించిన సంఖ్యలో ఎక్కువ మంది అయివారు పరిపాలన శాఖలలో ఆర్థికాధికారులు కార్యదర్శి మంత్రులలో ఒక్కొక్కరు కార్యదర్శి సహాయ పడుతూ అనులలోనికి వచ్చినది.

1956, 1959 లో మరికొన్ని రాజ్యాంగ సంస్కరణలు అమలులోనికి వచ్చినవి. దేశ పరిపాలనలో పూర్తి స్వాతంత్ర్యం 1961 లో లభించినది. ఆ రాజ్యాంగము ప్రకారమే పెనెట్ పరిధిలో ప్రతినిధుల పని పర్యవేక్షణ పెనెట్‌లో 24 గురుసభ్యులు సభా ప్రతినిధుల సభలో 30 మంది సభ్యులు.

రెండు పక్షములు: రెండు రాజకీయ పక్షాలున్నవి. పెనెట్ టొబాగోలో ప్రధాన మంత్రి డాక్టరు ఎరిక్ విలియమ్స్ వాయకత్వంలోని పీపుల్స్ నేషనల్ మూవ్‌మెంట్ అధికారములో ఉన్నది. డాక్టరు రుద్రనాథ్ కపిల్ దేవ్ నాయకత్వంలోని డెమోక్రటిక్ లెబర్ పార్టీ ప్రతిపక్షము.

1961 డిసెంబరులో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ప్రజాప్రతినిధుల సభలోని 30 స్థానాలలో 20 స్థానాలను పీపుల్స్ నేషనల్ మూవ్‌మెంటు గెలుచుకున్నది.

కారిబియన్ ప్రాంతంలోని వెస్టిండీస్ సమాఖ్యలో భాగంగా చాలా బ్రిటిష్ దీవులతోపాటు ట్రినిడాడ్-టొబాగోకు కూడా స్వాతంత్ర్యం లభించుతుందని చాలామంది భావించారు. కాని 1961లో జమైకాలో ప్రజాభిప్రాయ సేకరణ జరుగగా సమాఖ్యనుంచి విడిపోవాలని జమైకా ప్రజలలో ఎక్కువ మంది నిర్ణయించడమూ విడిగా స్వాతంత్ర్యం పంపాదించవలెనని ట్రినిడాడ్-టొబాగో నిర్ణయించుకోవడమూ జరిగినది. బ్రిటిష్ ప్రభుత్వం ఈ నిర్ణయాలను ఆమోదించినది. 1962 మే 31వ తేదిన వెస్టిండీస్ సమాఖ్య రద్దయింది

ఆగస్టు 6వ తేదిన జమైకాకు స్వాతంత్ర్యం లభించినది. ఈ వెలాళరుకు ట్రినిడాడ్-టొబాగోకు స్వాతంత్ర్యం లభించుతుంది. ఆఫ్రికాఖండంలోని మిగతా పెరిఫరీలన్నీ కలిసి సమాఖ్యగా ఏర్పడే అవకాశాలున్నవి.

దేశమూ ప్రజలూ

దక్షిణ అమెరికా తీరాన వెనిజుయేలా కు దక్షిణాన ట్రినిడాడ్-టొబాగో ఉన్నది. ట్రినిడాడ్ వైశాల్యం 1,864 చదరపుమైళ్ళు: వెనిజుయెలా నుంచి పడుమైళ్ళలో ఉన్నది. దేశంలో నగరాలు ఆడవులూ పొదలూ మిగతాని వ్యవసాయ భూములు.

టొబాగో వైశాల్యం 116 చదరపు మైళ్ళు. ట్రినిడాడ్‌కు ఈశాన్యంగా 19 మైళ్ళలో ఉన్నది

ట్రినిడాడ్ బ్రిటిష్ కాలనీ అయిన తరువాత 60 సంవత్సరాలకు 1888 లో టొబాగోను ట్రినిడాడ్ లో కలిపివారు 1498 ట్రినిడాడ్‌ను కొలంబస్ కనిపెట్టిన వాటి అదేశంలో విజయమాలను ఈవాడు లేరు ఇన్నిటి ఇనాళ్ళలో ఆఫీసర్స్ ఇండియన్ లైవా ఎరోపియన్లు వారున్నారు. ఇన్ని జాతుల వారికి యిలా కలగడం గా మా, స్పెయిన్ బ్రిటిష్ ఫ్రాన్స్ ప్రజలూ పరిపాలనలో ట్రినిడాడ్‌లో మిశ్రమ నాగరిక లక్షణాలు ఏర్పడినవి.

ప్రస్తుత జనాభా సంఖ్య పుష్కలం ట్రినిడాడ్ లో కారిబియన్ ప్రాంతాలలో మరి ఏ దేశంలోనూ లేదు. ట్రినిడాడ్ అడవులలో ఎక్కువ భాగం మనుషులు మధ్య. ఇనుక తివ్వెలలో టొబాగోలో నిర్మించిన హోటళ్ళలో [illegible] కాలక్షేపం [illegible]

ఆర్థికాభివృద్ధికి గట్టిపూనాది

[illegible] అమెరికా పక్షిణ అమెరికా లోని [illegible] దేశాలలో ఒకటి ట్రినిడాడ్-టొబాగో ప్రజల సితిగతులు చాలా మెరుగుగా

క్రీడాభూమి

ఆసియా క్రీడోత్సవాలు:

8 స్వర్ణ పతకాలతో జపాన్ పైచేయి

400 మీటర్ల పరుగు పందెంలో మిల్ఖాసింగ్ గెలుపు

జకార్తా, ఆగస్టు 26 (రాయిటర్ ఎ.పి.)

ఆసియా క్రీడోత్సవాల రెండవ రోజు పోటీలలో జపాన్ ఆరు బంగారు పతకాలను గెలుచుకొంది. 100మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకం గెలుచుకొని ఆసియాలో వేగవంతమైన స్థానం ఆక్రమించిన మహమ్మద్ సారంగత్ అనే ఆరేళ్ల 21 ఏళ్ళ ఇండోనేషియా విద్యార్థిని వేడుకలు ఉత్సాహ వాతావరణంలో అభినందించారు.

అంతర్జాతీయ ఖ్యాతి నార్జించిన మిల్ఖాసింగ్ 400 మీటర్ల పందాన్ని 46.6 సెకండ్లలో పూర్తిచేసి ఏకైక అందరికన్నా ముందు విజయం సాధించారు.

జపాన్ అయిదు స్వర్ణ పతకాలు మూడు రజత పతకాలు రెండు కాంస్య పతకాలను గెలుచుకొనడంలో క్రీడాకారులు అమోఘంగా కృషి చేశారు.

80 మీటర్ల హర్డిల్స్ పోటీలో ఇరూజి యెడా 11.6 సెకండ్లలో పూర్తిచేసి అదేటీములకు చెందిన కియోకోషిమాడా తృతీయ స్థానం ఆక్రమించింది. ఈ పోటీలో ద్వితీయ స్థానం ఫిలిప్పైన్స్ గెలుచుకొంది.

800 మీటర్ల పోటీ బోర్డ్ జంప్ పోటీలలో జపాన్ క్రీడాకారులు ప్రథమ, ద్వితీయ బహుమతులు గెలుచుకొన్నారు.

అతిథ్యం ఇస్తున్న ఇండోనేషియా 100మీటర్ల పోటీలో ప్రథమ బహుమతి విభించింది. 22 ఏళ్ళ వయస్సు కలిగిన మహమ్మద్ సారంగత్ స్వర్ణ పతకం గెలుచుకున్నాడు. మలయాకు చెందిన జగదీశన్ ద్వితీయ స్థానం ఆక్రమించాడు

బాడ్మింటన్

బాడ్మింటన్ పోటీలో థాయ్‌లాండ్ జట్టు అంపైర్ నిర్ణయానికి వ్యతిరేకంగా క్రీడాస్ఫూర్తిని నిర్మించడంతో ఇండోనేషియా స్వర్ణ పతకం గెలుచుకున్నట్టు నేటి రాత్రి ప్రకటించారు.

ఫీల్డ్ హాకీ

ఫీల్డ్ హాకీ పోటీలో 2 0 గోలుతో హాంకాంగ్ దక్షిణ కొరియాపై విజయం సాధించింది.

వాలీబాల్

వాలీబాల్ పురుషుల పోటీలో 15-0, 15-8, 15-4 పాయింట్లతో దక్షిణ కొరియా థాయ్‌లాండ్‌ను ఓడించింది.

స్త్రీల పోటీలో జపాన్ దక్షిణ కొరియాను ఓడించింది. స్కోరు వివరాలు: 15-12, 15-1, 15-6.

ఇంటర్నేషనల్ వర్గతి పురుషుల పోటీలో కాంబోడియాపై బర్మా విజయం సాధించింది. స్కోరు వివరాలు. 8-1, 8-15, 15-7, 15 6 15-9.

ఫెడరేషన్ అధ్యక్షుని ఎన్నిక

ఆసియా వాలిబాల్ ఫెడరేషన్ జపాన్‌కు చెందిన మసైకినిషి కాబాగా వచ్చే రెండు సంవత్సరాలకు అధ్యక్షుడుగా నేడు ఎన్నుకొనిరి.

సింగపూర్, మలయాలనుగుర్తు లుగా చేర్చుకోవాలనికూడా ఫెడరేషన్ సమావేశంలో అభిప్రాయపడ్డారు. ఫెడరేషన్ సభ్యత్వం సంఖ్య 17కు పెరిగింది.

టెన్నిస్

టీమ్ టెన్నిస్ పోటీలో జపాన్ ఫిలిప్పైన్స్ రెండు జట్టులు సూతమే ఓడిపోకుండా రికార్డు నిలకొల్పాయి ఈ పోటీలు రేపటితోఆఖరూ జరుగుతాయి.

నేడు జరిగిన డబుల్స్ పురుషుల పోటీలో హాంగుగు సింగిల్స్ డబుల్స్ మ్యాచిలో జపాన్ థాయ్‌లాండ్‌ను అణగద్రొక్కింది.

జపాన్ క్రీడాకారులు ఆటలో పాల్గొనడం నేడే మొదటిరోజు.

రేపు జపాన్ కాంబోడియాను ఓడించగలిగితే సెమీఫైనల్స్‌కు అర్హత కలుగుతుంది

స్త్రీల పోటీలో జపాన్ థాయ్‌లాండ్‌పై విజయం సాధించింది. ఫిలిప్పైన్స్‌పై గెలిచిన జపాన్ నేటి విజయంతో ఫాంపియన్‌షిప్ కొరకు ఇండోనేషియాతో పోటీ పడుతుంది.

సింగపూర్ ఇండియా మలయా టీములు ఉనికి నాశనమైనట్టు తెలుస్తోన్నాయి.

బాస్కెట్‌బాల్

బాస్కెట్ బాల్ ఆటలో జపాన్ మలయాను ఓడించింది స్కోరు వివరాలు; 85 — 56.

బాక్సింగ్

ఫ్లై వెయిట్ బాక్సింగ్ మొదటి రౌండ్‌లో దక్షిణకొరియాకు చెందిన చుంగ్ సీన్ చో కాంబోడియాకు చెందిన వాన్ పాన్ మటడించారు.

రెస్లింగ్

గ్రీకో-రోమన్ రెస్లింగ్ 78 కిలోల రెండవ రౌండులో ఆన్ జెయింగ్ [కొరియా] లక్ష్మణ్ కాంత్ పాండే [ఇండియా]ను ఓడించాడు.

మిడిల్ వెయిట్ రెండవ రౌండ్‌లో జపాన్-పాకిస్తాన్ లమధ్య జరుగుతోంది

పోటీలు రెండవ రోజులో ప్రవేశించినప్పటికీ ఆసియా క్రీడోత్సవాలలో ఇజ్రాయెల్ ఫార్ములాలు పాల్గొనే విషయమై ఇండోనేషియా అధికారులకు ఆసియా గేమ్స్ ఫెడరేషన్‌కు మధ్య భేదాభిప్రాయాలు నేడు తీవ్రమైనాయి. వాలుగు అంతర్జాతీయ క్రీడా సంస్థలు ఆసియా క్రీడోత్సవాల ఇండోనేషియా నిర్వాహకులను విమర్శించాయి.

జపాన్ క్రీడాకారులు ఆటలలో పాల్గొంటున్నప్పటికీ పోటీలలో పాల్గొనడమా లేక విరమించడమా అనే విషయమై జపాన్ క్రీడాసంస్థల అధికారులు తమ మధ్య జపాన్ రాయబారి కార్యాలయం అధికారుల మధ్య తీవ్ర స్థాయిలో చర్చలు కొనసాగిస్తున్నారు

ఇజ్రాయెల్ ఫార్ములాలకు ప్రవేశం కలిగించనందున అంతర్జాతీయ ఒలింపిక్ సంఘం ఆసియా క్రీడోత్సవాలకు సహాయాన్ని ఉపసంహరించు కొంటుందని అంతర్జాతీయ ఒలింపిక్ సంఘం సెక్రటరీ జనరల్ డాక్టర్ ఆట్టోమాయర్ వ్యక్తపరిచాడు.

ఆ రెండు దేశాల క్రీడా కారులు యిక్కడకు రాకుండా ఇండోనేషియా ఆటంకపరచిందని ఆసియా గేమ్స్ ఫెడరేషన్ కౌన్సిల్ నిన్న ప్రకటించింది ఆసియా గేమ్స్ ఫెడరేషన్ నియమావళికి ఉల్లంఘించడమేనని ఆరోపించింది కూడా.

జపాన్ అమెచ్యూర్ అథ్లెటిక్ అసోసియేషన్ సూచనకు వ్యతిరేకంగా జపాన్ క్రీడా కారులు ఆసియా క్రీడోత్సవాలలో పాల్గొంటారని జపాన్ టీము అధికారి ఒకరు నేడు యిక్కడ ప్రకటించారు

న్యాయ స్థానం ఏర్పాటు

ఆసియా క్రీడోత్సవాలలో జరిగే నేరాలను శీఘ్రంగా పరిష్కరించే నిమిత్తం జకార్తా లో ప్రత్యేక న్యాయ స్థానాన్ని నెలకొల్పారు.

ప్లాస్టిక్ పరిశ్రమ అభివృద్ధికి చర్యలు

పరిశ్రమ వీలైనంత త్వరగా పురోగమించగలదని శ్రీ కనుంగో హామీ

కలకత్తా, ఆగస్టు 26 [పి. టి. ఐ]

ప్లాస్టిక్ పరిశ్రమ అభివృద్ధికి వీలైనంత మేరకు ప్రభుత్వం సర్వవిధాలా తోడ్పడగలదని కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ విద్యానంద కనుంగో నేడిక్కడ ప్రకటించారు.

ప్లాస్టిక్ పరిశ్రమకు సంబంధించిన వాలవ సమ్మేళనలో ప్రసంగిస్తూ, పరిశ్రమ అభివృద్ధికై దీనికి సంబంధించిన ఒకటో రెండో పథకాలను రూపొందించి ప్రభుత్వానికి నివేదించిన పక్షంలో తగిన ప్రయోజనం కలుగక పోదని ఆయన అన్నారు.

హైదరాబాదు జిల్లాబోర్డు కన్సర్వేన్సీ ఉద్యోగులు

కార్పొరేషన్ సిబ్బందిలో చేర్చుకోవాలని ప్రభుత్వ ఆదేశం

హైదరాబాదు ఆగస్టు 26 [ఎ.ఎస్.ఎస్]

హైదరాబాదు మాజీ జిల్లాబోర్డు క్రింద ఉన్న శివారు గ్రామాలు పరూర్ నగర్ నవాడీషరీఫ్ బాహాషరీఫ్‌లలో పనిచేస్తున్న దాదాపు 80 మంది కన్సర్వేన్సీ పనివారిని కార్పొరేషన్ సిబ్బందిలో కలిపివేయాలినిందని మునిసిపల్ కమీషనర్‌కు ప్రభుత్వం ఆదేశాలిచ్చింది.

వీరిలో ముగ్గురు ఫ్యూమలు ముగ్గురు పాకీవారు24మందిశాశ్వతోద్యోగులుఉన్నారు.

అవసరమైతే జూనియర్ సిబ్బందిని తొలగించైనా వారిని కార్పొరేషన్ సిబ్బందిలో చేర్చుకోవాలని కూడా ప్రభుత్వాదేశంలో ఉంది

ఎగుమతిదారులకు ఋణసౌకర్యాలు

ఏర్పాటుచేయాలని రిజర్వుబ్యాంకు గవర్నర్ ఉద్ఘాటన

పూనా, ఆగస్టు 26 [పి. టి. ఐ.]

ఎగుమతులను అభివృద్ధిపర చటానికి ఎగుమతిదారులకు తగిన రీతిలో పథకాలను సమకూర్చవలసిన అవసరాన్ని గూర్చి రిజర్వ్‌బ్యాంక్ గవర్నర్ శ్రీ పి. సి. భట్టాచార్య నొక్కి చెప్పారు

శ్రీ భట్టాచార్య అఖిల భారత ఉత్పత్తి దారుల ప్రథమ త్రైమాసిక సమావేశాన్ని ప్రారంభిస్తూ ఇంకా ఇలా అన్నారు.

"తృతీయ పంచవర్ష ప్రణాళికలో 8,7000 కోట్ల ఎగుమతుల లక్ష్యాన్ని పూర్తి చేయడమంటే సామాన్యమైన విషయంకాదు.

ఎగుమతులను అభివృద్ధిపరచడానికి మార్గాలు ఆలోచిస్తున్న సందర్భంలో ఉత్పత్తి బిలువైన ఒక తీవ్ర వ్యవస్థ మార్కెటింగు పరిశోధన సంబంధమైన అనేక సమస్యలు ఎదురవుతున్నవి

సంఘాధ్యక్షుడు శ్రీ ప్రభు విమెహతా సమావేశానికి అధ్యక్షత వహించారు.

కేంద్రంలో హిందీ, రాష్ట్రాల స్థాయిలో ప్రాంతీయ భాషలలో పరిపాలన

ఆందోళన కొనసాగించేందుకై అడ్‌హాక్ కమిటీ ఏర్పాటు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు ఆగస్టు 26

కేంద్రంలో హిందీ రాష్ట్ర స్థాయిలో ప్రాంతీయ భాషలను అధికార భాషలుగా ఆమోదింప చేసేందుకై ఉద్యమాన్ని నిర్వహించే నిమిత్తం ఇరవైమంది సభ్యులతో అడ్‌హాక్ కమిటీ నేడు ఇక్కడ ఏర్పాటయింది.

ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగుశాఖ ప్రధానాధ్యాపకులు ప్రొఫెసర్ ఖండవల్లి లక్ష్మీరంజనం అధ్యక్షతన నేడు ఇక్కడ జరిగిన రచయితల సమావేశంలో ఈ అడ్‌హాక్ కమిటీ ఏర్పాటయింది.

ఈ కమిటీకి కన్వీనర్‌గా శ్రీ పోతి కూచి సాంబశివరావు. అసిస్టెంటు కన్వీనర్‌గా శ్రీ పర్వేనల్లి శేషగిరిరావు వ్యవహరిస్తారు.

ప్రసంగ పరిజ్ఞానాన్ని మాతృభాషలో పెంపొందించుకొనేపక్షాన్ని ప్రతి భారతీయ భాషలూ కాబినెట్ కూడా ఉన్నదని ప్రొఫెసర్ లక్ష్మీరంజనం డాక్టర్ పి. శ్రీనివాసాచారి, డాక్టర్ దివాకర్ల వెంకటావధాని శ్రీ పోతుకూచి సాంబశివరావు ప్రభృతులు కూడా ప్రసంగించారు

ఈ కమిటీలో శ్రీయుతులు టి. వి. భద్రిరాజు ఉన్నవ రాజగోపాల కృష్ణయ్య, పి. హెచ్. లక్ష్మీనారాయణ శాస్త్రి యస్. యం. నాయక్ టి. వి. తలపతిరావు మధుసూదన చక్రవర్తి. స్వామి అఖండానంద టి. ఎస్. జైస్వామి నవపాలి సి.గి రాయుడు నా రాయణ పూర్ణచంద్ర డాక్టర్ ఎస్. వి. శర్మ ఎస్. ఎస్. శాస్త్రి మొదలైన వారుకూడా సభ్యులుగా ఉన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల సలహా సంఘాలు

ఏర్పాటుకు నూతన నియమావళి

హైదరాబాదు ఆగస్టు 26 [ఎ.ఎస్.ఎస్]

గవర్నమెంటు ఆస్పత్రులకు సలహా సంఘాల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం నూతన నియమావళిని రూపొందించింది.

ప్రభుత్వ టెక్నికల్ పరీక్షా ఫలితాలు

ప్రింటింగ్ గ్రూప్

హైదరాబాదు ఆగస్టు 26

గత మే నెలలో జరిగిన ప్రభుత్వ టెక్నికల్ పరీక్షా ప్రింటింగ్ గ్రూప్ ఫలితాలు.

కంపోజిటర్స్‌వర్క్ లోయర్ గ్రేడు

ప్రథమ శ్రేణిలో ఎవరూ ఉత్తీర్ణులు కాలేదు.

ద్వితీయ శ్రేణి

హైదరాబాద్ కర్నూలులో ఎవరూ ఉత్తీర్ణులు కాలేదు.

ప్రూఫ్ రీడర్స్ వర్క్: లోయర్ గ్రేడు

ప్రథమ శ్రేణిలో ఎవరూ ఉత్తీర్ణులు కాలేదు.

ద్వితీయ శ్రేణి కర్నూలు హైదరాబాద్ కేంద్రాలలో ఎవరూ ఉత్తీర్ణులు కాలేదు.

మెషిన్ వర్క్: లోయర్ గ్రేడు

కర్నూలు హైదరాబాద్ కేంద్రాలలో ఎవరూ ఉత్తీర్ణులు కాలేదు.

బుక్ బైండింగ్ లోయర్ గ్రేడ్

ద్వితీయ శ్రేణి

హైదరాబాద్ కర్నూలు ఎవరూ ఉత్తీర్ణులు కాలేదు.

హాయ్యర్ గ్రేడ్ కంపోజిటర్స్‌వర్క్

హైదరాబాద్ ఎవరూ ఉత్తీర్ణులు కాలేదు

హాయ్యర్ గ్రేడ్ బుక్ బైండింగ్

హైదరాబాద్ ఎవరూ ఉత్తీర్ణులు కాలేదు

హాయ్యర్ గ్రేడు ప్రూఫ్‌రీడింగ్

హైదరాబాద్ కర్నూలు ఎవరూ ఉత్తీర్ణులు కాలేదు.

గెలుపొందిన నిర్ణయాలన్నట్టివి ఈ సమావేశంలో చర్చలు కొనసాగుతాయి.

ఇతోధికంగా మైనర్ ఇరిగేషన్ పనులను కొనసాగించవలసిందని అవసరమైన విధులను లక్ష్యంచేయగలమని కేంద్ర రాష్ట్రాలకు తెలియజేసింది.

బొంబాయి సబర్బన్ డి. సి. సి.

మూడు జిల్లా సంఘాలుగా విభజించాలని శ్రీసంజీవయ్య ఆదేశం

బొంబాయి ఆగస్టు 26 పి.టి.ఐ.

బొంబాయి పరిసర ప్రాంతాల జిల్లా కాంగ్రెస్ కమిటీని మూడు జిల్లా యూనిట్లుగా విభజించడానికి అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీదామోదరం సంజీవయ్య ఒకతీర్మాన్ని సంఘాన్ని నియమించారు.

ఆ సంఘంలో కేంద్ర ఆహార శాఖ మంత్రి శ్రీ యస్. కె. పాటిల్ కేంద్ర రక్షణ శాఖ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమేనన్ మహా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చవాన్ సభ్యులు.

బొంబాయి పరిసర ప్రాంతాలనుబట్టి మూడు యూనిట్లుగా విభజించ దానికి మహా రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నిర్ణయించింది. మూడు విభజితయూనిట్లు ఎన్నికలు నేడు జరుపాలని కూడా వి.వి.సి. నిర్ణయం ఎ.ఐ.సి.సి. కార్యాలయం మహా రాష్ట్ర పి. పి. సి. కి తెలిగ్రాం పంపుతూ తీర్మాన సంఘం విభజన సమస్యను పరిశీలించే వరకు ఎన్నికలు నిలిపివేయవలసిందిగా ఆదేశించింది.

డాక్టర్ రాజేంద్రప్రసాద్ 78 వ జన్మదినోత్సవం

సెప్టెంబరు 7 న మాజీరాష్ట్రపతికి సన్మానం జరుపుటకు నగర కార్పొరేషన్ నిర్ణయం

హైదరాబాదు ఆగస్టు 26 [ఎ.ఎస్.ఎస్]

వచ్చేనెల 7 వ తేదీన లేక పూర్వ అతిథి గృహంలో మాజీ రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ జన్మదినోత్సవం నిరాడంబరంగా జరుగుతుంది. సెప్టెంబరు 7 వ డా॥ ప్రసాద్‌కు 77 సంవత్సరాలు పూర్తిలవుతాయి.

ఆనాడు డా॥ ప్రసాద్‌కు సన్మానం జరుపుటకు నగర మునిసిపల్ కార్పొరేషన్ సాయానమా నిర్ణయించినట్టు తెలుస్తున్నది

ఇరాన్‌కు అమెరికా సైనిక సహాయం

త్వరలోనే కొత్తసూచనలు చేస్తామని జాన్సన్ ప్రకటన

టెహరాన్, ఆగస్టు 26 ఎ.ఎఫ్.పి.

ఇరాన్‌కు సైనిక సహాయం చేసే విషయంపై అమెరికా త్వరలో నూతన సూచనలుచేస్తుందని అమెరికా ఉపాధ్యక్షుడు లిండన్ జాన్సన్ నేడు ఇక్కడ ప్రకటించారు.

మధ్యప్రాచ్యం పర్యటనలో మూడవ మజిలీ అయిన అంకారాకు వెళ్ళి జాన్సన్ పై ప్రకటన చేశారు

గత శుక్రవారంనాడు జాన్సన్ టెహరాన్ వచ్చాడు ఇరాన్‌కు అమెరికా చెయవలసిన సైనికసహాయంపై షా మహమ్మద్ రెజాపహ్లవీ తోటి ఇతర ప్రభుత్వాధికారుల తోటి జాన్సన్ చర్చలు జరిపారు.

అరబ్ లీగ్‌కుపోటీగా మరో సంస్థ

ఏర్పాటుకు ఐక్యఅరబ్ రిపబ్లిక్ యత్నం

లీరుట్ ఆగస్టు 26 పి.టి.ఐ)

అరబ్‌లీగ్‌కు పోటీగామరొక ప్రత్యామ్నాయపు అరబ్ ప్రజాలీగ్‌ను ఏర్పాటు చేయడానికి ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రయత్నిస్తున్నది.

అరబ్ ప్రజల సమైక్యత సోషలిజం ధ్యేయాలనే సాధించవలసి వున్నదని. అందుకు కొందరు అరబ్ పరిపాలకులు అవరోధాలను కల్పిస్తున్నారనేది ప్రజా ప్రతినిధులు అందుకు సుముఖంగానే వున్నారని కైరోనుంచి తెలుపబడిన అధికార ప్రకటనలు తెలుపుతున్నవి.

ఏర్పాటు కానున్న అరబ్ పార్లమెంటులో అన్ని అరబ్ దేశాల ప్రజా ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు.

స్వతంత్ర అల్జీరియా సభ్యత్వంతో అరబ్ దేశాల కామన్వెల్త్ ఏర్పాటు చేయాలన్న ఒక ప్రతిపాదన ఇటీవలనే చేయటం జరిగింది.

ఒరిస్సా వ్యవసాయ విశ్వవిద్యాలయం

గార్డ్‌బ్రేత్ ప్రారంభోత్సవం

భువనేశ్వర్ ఆగస్టు 26

నేడు భువనేశ్వర్‌లో ఒరిస్సా వ్యవసాయ సాంకేతిక విశ్వవిద్యాలయానికి అమెరికా రాయబారి జాన్ కెన్నిత్ గాల్‌బ్రేత్ ప్రారంభోత్సవం జరుపుతూ "నేడు మనం ప్రారంభిస్తున్న ఈ సంస్థ అమెరికాలోని ల్యాండ్ గ్రాంట్ కాలేజి పద్ధతి మీద నెలకొల్పబడినందుకు మేము గర్వపడుతున్నాం" అని అన్నారు

అమెరికాలో నూరేళ్లు నిండిన ల్యాండ్ గ్రాంటు కాలేజి పద్ధతివల్ల సమకూరిన సత్ఫలితాలను గురించి ఆయన వివరిస్తూ "అమెరికాలో మొట్టమొదటి సారిగా, బహుశా ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా ఈ పద్ధతివల్ల కలిగిన మరొక మహోపకారం మేమిటంటే యూనివర్శిటీలు సమాజ జీవితంతో కాంక్షాత్మకంగా పెంచేటట్టుచేసి సమాజ జీవిత విశాసంబట్ట యూనివర్శిటీలు కొంతవరకు బాధ్యత వహించేటట్లు చేయడమని శ్రీ గాల్‌బ్రేత్ నొక్కి వక్కాణించారు.

ఈ ప్రారంభోత్సవానికి 2000 మందికి పైగా హాజరయారు. ఉత్కల్ కృషి మహా విశ్వవిద్యాలయం ఆవరణలో జరిగింది. ఒరిస్సా గవర్నరు ఈ మాతవ విశ్వవిద్యాలయం చాన్సెలరు అయిన పై. ఎన్. సుభతంకర్ అధ్యక్షత వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి బిజయానంద పట్నాయక్ ఉపన్యసించారు.

ఒరిస్సా వ్యవసాయ శాఖా మంత్రి పవిత్ర మోహన్ ప్రధాన్ సభాసదులకు స్వాగతమిస్తూ "ప్రపంచంలో ప్రఖ్యాత ఆర్థిక శాస్త్ర కోవిదులలో ఒకరైన శ్రీ గాల్‌బ్రేత్ ప్రారంభోత్సవం జరుపుతున్న ఈ యూనివర్శిటీ మూలంగా ప్రస్తుతం ఇండియా అమెరికాలకున్న మైత్రి మరింత బలియమైంది. ఈ మైత్రి సదా బలపడుతూ ఉంటుంది" అని అన్నారు.

పశ్చిమ బెంగాల్ మిస్పూరి యూనివర్శిటీ వైస్ చాన్సలర్ శుభ పండేలాను గవర్నరు చదివి వినిపించారు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఇలా తెల్పారు; 'ఇటువంటి యూనివర్శిటీ ముఖ్యంగా జాతీయమైనటువంటిది. ఎందువల్ల నంటే మూలపట్టిన పాత పద్ధతులకు వ్యతిరేకపై ఆధునిక పద్ధతులను అమలులోకి తీసుకువచ్చే దైతన్య వంతులను సృష్టించడానికి ఉపకరిస్తుంది ఈ యూనివర్శిటీ"

గవర్నర్ సుభతంకర్ అధ్యక్షోపన్యాసంలో ల్యాండ్ గ్రాంట్ కాలేజి పద్ధతి లో ఉన్న వ్యయం సహాయ మూశాన్ని మెచ్చుకొని, ఈ పద్ధతిలోని లక్షణాలాల నన్నింటిని అవరించి చూడటానికి ఒరిస్సా తలపోసినదని మాచించారు.

పశ్చిమబెంగాల్ సిట్నాయక్ ఉపన్యసిస్తూ ఒరిస్సా పశ్చిమబోంగాల్ కృషి రీతి తమ పక్కనే నిలిచివున్నా పరిస్థితులు కనుపరుస్తూ రేపు సాయంత్రం 5 గంటలకు హిమాయత్‌నగర్ లోని ఉర్దూహాలులో విడ్కోలు సన్మానం ఏర్పాటుచేశారు

అవార్డ్ - ఎల్ - ఎలూంకాలేజి ప్రిన్సిపాల్ శ్రీ నయ్యద్ అలీఅన్వర్ సభకు అధ్యక్షత వహిస్తారు.

జాతీయ సమైక్యతా మండలి సిఫార్సులకు రాష్ట్రాల ఆమోదం

బొంబాయి ఆగస్టు 26

దేశంలోని కొన్ని అల్ప సంఖ్యాక వర్గాలకు రక్షణలను కల్పించే విషయంలో నిర్దిష్టమైన అభివృద్ధి పొందించిడం జరిగినదని కేంద్ర హోం మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడు ఇక్కడ అన్నారు

జాతీయ సమైక్యతపై జోనల్ కౌన్సిల్ కమిటీ ద్వితీయ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి పై విధంగా అన్నారు.

జాతీయ సమైక్యతా మండలి సిఫార్సులను ముఖ్యమంత్రుల సమావేశపు ఫలితాలను సమావేశపు ఫలితాలను అన్ని రాష్ట్రాలూ ఆమోదించాయని ఆయన అన్నారు.

"కొన్నిచోట్ల తగుచర్యలు గైకొనడం జరిగింది, మరికొన్నిచోట్ల అవసరమైన యంత్రాంగాన్ని నెలకొల్పడం జరుగుతున్నది" అని ఆయన అన్నారు.

అఖిలభారత సర్వీసులన్ని ఇండియన్ రింగ్ అటవీ ఆరోగ్యం మూడూ శాఖ అదనంగా మరో సర్వీసు నిర్మాణకూడా ఏర్పాటు చేయడం పై రాష్ట్రాలకు కొద్ది కాలం క్రిందట సూచించడం జరిగినదని ఆయన అన్నారు. ఈ సూచనను కొన్ని రాష్ట్రాలు ఆమోదించాయని ఆయన అన్నారు.

ఆలిండియా సర్వీసులన్ని ఇండియన్ రింగ్ అటవీ ఆరోగ్యం మూడూ శాఖ అదనంగా మరో సర్వీసు నిర్మాణకూడా ఏర్పాటు చేయడం పై రాష్ట్రాలకు కొద్ది కాలం క్రిందట సూచించడం జరిగినదని ఆయన అన్నారు. ఈ సూచనను కొన్ని రాష్ట్రాలు ఆమోదించాయని ఆయన అన్నారు.

జాతీయ సమైక్యతపై జోనల్ కౌన్సిల్ కమిటీ ద్వితీయ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి పై విధంగా అన్నారు.

జాతీయ సమైక్యతా మండలి సిఫార్సులను ముఖ్యమంత్రుల సమావేశపు ఫలితాలను అన్ని రాష్ట్రాలూ ఆమోదించాయని ఆయన అన్నారు.

"కొన్నిచోట్ల తగుచర్యలు గైకొనడం జరిగింది, మరికొన్నిచోట్ల అవసరమైన యంత్రాంగాన్ని నెలకొల్పడం జరుగుతున్నది" అని ఆయన అన్నారు.

అఖిలభారత సర్వీసులన్ని ఇండియన్ రింగ్ అటవీ ఆరోగ్యం మూడూ శాఖ అదనంగా మరో సర్వీసు నిర్మాణకూడా ఏర్పాటు చేయడం పై రాష్ట్రాలకు కొద్ది కాలం క్రిందట సూచించడం జరిగినదని ఆయన అన్నారు. ఈ సూచనను కొన్ని రాష్ట్రాలు ఆమోదించాయని ఆయన అన్నారు.

జాతీయ సమైక్యత పై జోనల్ కౌన్సిల్ కమిటీ ద్వితీయ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి పై విధంగా అన్నారు.

"జాతీయ సమైక్యతా మండలి సిఫార్సులను ముఖ్యమంత్రుల సమావేశపు ఫలితాలను అన్ని రాష్ట్రాలూ ఆమోదించాయని ఆయన అన్నారు.

"కొన్నిచోట్ల తగుచర్యలు గైకొనడం జరిగింది, మరికొన్నిచోట్ల అవసరమైన యంత్రాంగాన్ని నెలకొల్పడం జరుగుతున్నది" అని ఆయన అన్నారు.

అఖిలభారత సర్వీసులన్ని ఇండియన్ రింగ్ అటవీ ఆరోగ్యం మూడూ శాఖ అదనంగా మరో సర్వీసు నిర్మాణకూడా ఏర్పాటు చేయడం పై రాష్ట్రాలకు కొద్ది కాలం క్రిందట సూచించడం జరిగినదని ఆయన అన్నారు. ఈ సూచనను కొన్ని రాష్ట్రాలు ఆమోదించాయని ఆయన అన్నారు.

ఈ విషయంపై తుది నిర్ణయం గైకొన్న సమయంలో రాజ్యాంగంలో కొన్ని సవరణలు చేయవలసిన అవసరం కలగవచ్చని కేంద్ర మంత్రి లాల్ బహదూర్ శాస్త్రి అన్నారు.

(యు.యస్.ఐ)

తూర్పుపాకిస్తాన్‌లో వరదల ఉధృతం

ఢాకా ఆగస్టు 26 (పి. టి. ఐ)

ఇదివరకెన్నడూ లేనంత పెద్ద యెత్తున బ్రహ్మపుత్రా తూర్పు పాకిస్తాన్‌లోని తదితర నదులలో వరదలు రావటం వల్ల మైమెన్‌సింగ్ జిల్లాలో సహస్రాలుగు పండల చదరపు మైళ్ళ భూభాగం జలమయమైనట్టు తెలుస్తున్నది.

బోగుర రంగ్‌పూర్ జిల్లాల్లో కూడా చాలావరకుభూమిజలమయమైనట్టు తెలుస్తున్నది.

వరద బాధితులకు రక్షణ చేకూర్చడానికి సైనిక దళాలు కూడా త్వరలోనే రంగంలోకి వచ్చాయి. లాంచీలు పడవలను వరద ప్రాంతాలకు తరలించారు.

ఇంతవరకు సహాయక తర్వాతలపై ఇరవై లక్షల రూ. లు వ్యయం చేశారు.

టంగైల్ పట్టణంలో రోడ్లు బంగాళాలుకూడా జలమయమై పోయాయి. రాకపోకలకు అక్కడ చిన్న పడవలే ఉపయోగిస్తున్నారు. ఫరీద్‌పూర్ గోలుండూ పట్టణాలలో వరదలకన్న మామూలు జీవిత వ్యవహారాలన్నీ ఇప్పుడు పూర్తిగా స్తంభించి పోయాయి. కాబట్టి జిల్లా అధికారులు బాధితులను సురక్షిత ప్రాంతాలకు పైనిక సహాయంతో తరలిస్తున్నారు.

ఉథాంట్ పదవికానికి బిటన్, అమెరికాల మద్దతు

లండన్, ఆగస్టు 26 [రాయిటర్]

ఐక్యరాజ్యసమితి కార్యనిర్వహక ప్రధాన కార్యదర్శి ఉథాంట్ కాంగోలో కటాంగా వేర్పాటువాదాన్ని నిర్మూలించడానికి చేసిన ప్రతిపాదనలను బ్రిటిష్ ప్రభుత్వం నేడు బహిరంగంగా సమర్థించింది.

ఐక్యరాజ్యసమితి సహాయంతో కాంగోకు ఫెడరల్ రాజ్యాంగాన్ని నిర్మించేసి పార్లమెంటుకు రమర్పించడానికి ఉద్యుక్తతను తెలియచేస్తూ ప్రధానమంత్రి హరోల్డ్ విల్సన్ చేసిన ప్రకటనకు కూడా బ్రిటిష్ ప్రభుత్వం స్వాగతం తెలిపింది.

వివిధ ప్రాంతాలను వ్యవస్థీకరించి కాంగో జాతీయ జీవనంలో కటాంగా పునర్వ్యవస్థీకరణకు అవకాశం కలిగించి ఉమ్మడి కృషి ద్వారా దేశీయాభివృద్ధికి క్రొత్త రాజ్యాంగం మార్గం సుగమం చేయగలదని బ్రిటన్ తన ఆశాభావాన్ని వ్యక్తం చేసింది.

ఈ మార్గాలలో కాంగో సమస్య పరిష్కారానికి బ్రిటిష్ ప్రభుత్వం సంపూర్ణ సహకార మిస్తుందని కూడా బ్రిటన్ తెలిపింది.

సామరస్య ప్రతిపాదనలకు బ్రిటన్ సహకారం విషయం అదొక్కటే పోలేలకు తెలియచేయటం జరిగింది కూడా.

అమెరికా సహకారం

కాంగోలో కటాంగా వేర్పాటుకై సమితి కార్యనిర్వహక కార్యదర్శి ఉథాంట్ ప్రతిపాదనలు సమంజసంగా ఉన్నాయనీ వాటి ఆధారంగా కాంగో పాయకులు తమ అభిప్రాయ భేదాలను తొలగించుకోవాలని అమెరికా తన అభిప్రాయాన్ని ప్రకటించింది.

ఫ్నామ్‌పేన్ ఆగస్టు 26 రాయిటర్

దక్షిణవియత్నాం. థాయ్‌లాండ్ లెదరి పులను ఎదుర్కోవడానికి గత్యంతరం కనిపించకపోవటంతో రష్యా, చైనాలతో తామ సవ్వందం కుదుర్చుకోవాలని సూచించగలనని ఎన్ఎస్ సిహనౌక్ ఇక్కడ అన్నారు.

ఇక్కడకు ఈశాన్య దిశన 65 మైళ్ళ దూరంలోగల లాపాక్ వద్ద ప్రసంగిస్తూ ఆయన పై విధంగా ప్రకటించారు

నిర్బంధ బోధనాభాషగా ఇంగ్లీషుకు స్థానం

మూడవ తరగతినుంచే కలిపించినందుకు హైదరాబాదు విద్యార్థి సంఘం ఆందోళన

హైదరాబాదు ఆగస్టు 26 ఎ.ఎస్.ఎస్

మూడవ తరగతినుండియే ఇంగ్లీషును నిర్బంధ బోధనాభాషగా ప్రవేశపెట్టాలని ఇటీవల ప్రభుత్వం గైకొన్న నిర్ణయంపట్ల హైదరాబాదు విద్యార్థి సంఘం తీవ్ర ఆందోళనను వ్యక్తపరచింది.

ప్రభుత్వ ఆలోచనయి విధానాలకు తూలిస్తూ ఒక తీర్మానమని ప్రాథమ

పారిశ్రామికీకరణలో వివిధ రాష్ట్రాల సమానాభివృద్ధి

జాతీయ సమైక్యతా సాధన దృష్ట్యా అత్యంత అవసరమని శ్రీ బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటన

మదరాసు ఆగస్టు 26 (పి. టి. ఐ.)

జాతీయ ఐక్యత సక్రమంగా ఉండాలంటే కనీసం కేంద్రం నెలకొల్పే పరిశ్రమలైనా వివిధ రాష్ట్రాలమధ్య సమపాళ్ళలో ఉండటం అవసరమని ఆంధ్రప్రదేశ్ ఆర్థికమంత్రి కానుబ్రహ్మానందరెడ్డి నిన్న ఇక్కడ అన్నారు.

పరిశ్రమ ద్వితీయ పంచవర్ష ప్రణాళికలలో తమ బాటా పరిశ్రమలైనా తమ రాష్ట్రంలో నెలకొల్పబడలేదన. ఇక్కడ జరిగిన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ మండలి సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆరోపించారు.

అయితే కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌పై యిప్పుడేదో పొత్తుకాలను వర్షిర్యిస్తుందని అదేమి పరిపోదనివి శ్రీ బ్రహ్మానందరెడ్డి వక్కాణించారు

ఖనిజ సంపదలు

ఆంధ్ర ప్రదేశములో పరిశ్రమైనా నెలకొల్పటానికి ఖనిజరాశులు దొరకపోతే పరిస్థితులు అనుకూలంగా లేకున్నప్పటికి వత్యేక అభిమానం చూపమనే మేమేమీ కోరటంలేదు. సకల అవకాశాలు ఉండి నుండి సరుకులు దొరుకుతున్నప్పటికి ప్రభుత్వ రంగంలో పరిశ్రమలస్థాపనకు నిర్లక్ష్యం చేయటం తమకు నచ్చలేదని శ్రీ రెడ్డి పేర్కొన్నారు. వాస్తవంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయంపై ఆధారపడి ఉన్న రాష్ట్రం పారిశ్రామికరంగంలో యిప్పటికిప్పుడే పారంభదశలో ఉన్నది. పారిశ్రామికాభివృద్ధికి ఈ రాష్ట్రం అన్ని విధాలా అనుకూలంగా ఉన్నది. అయితే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవటం పూర్తిగా ప్రభుత్వం మనవర్తకులపైనవే ఆధారపడి ఉన్నది.

రాష్ట్రప్రభుత్వం ఋణపథకం

రాష్ట్రప్రభుత్వం తలపెట్టిన పదిలోట్ల ఋణపథకాన్ని జయప్రదం చేయవలసినదిగా వ్యాపారవర్గాలకు విజ్ఞప్తిచేస్తూ ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం నెలకొనియున్నటువంటి పరిస్థితులను శ్రీ రెడ్డి వివరించారు.

మాకు కాశ్మీరసమస్యలేదు. పరిహార్తు తగాయిదా భాషా రాష్ట్ర సమస్యలేదు మాకున్న సమస్యల్లా రాష్ట్ర అభివృద్ధియేనని ఆంధ్రప్రదేశ్ ఆర్థికమంత్రి వివరించారు తమకు కల్పించిన సౌకర్యాలకు ఆంధ్రప్రదేశ్‌లో అల్పసంఖ్యాకవర్గాలు చాలా సంతోషంగా ఉన్నాయి.

పరిశ్రమ పరిశ్రమలలో తీవ్ర పరిస్థితిని పొడచూపిన కార్మిక యిబ్బందులు కూడాలేవు ఋణమంజూరీ ప్రణాళిక వ్యయోజనానికే ఉపయోగించటం జరుగుతుంది. వివిధ అభివృద్ధి పథకాలను అమలు జరపటంలో ప్రభుత్వ భారంలో భాగస్వాములయే అవకాశం కూడా ప్రజలకు ఈ సందర్భంలో దొరుకుతుంది. అని శ్రీ రెడ్డి వివరించారు.

నాగార్జునసాగర్ నిర్మాణం

నాగార్జునసాగర్‌ను గురించి ప్రస్తావించి పాధ్యమైనంత త్వరలో దానిని పూర్తిచేయాలని ప్రభుత్వం యోచిస్తున్నదంటూ రాష్ట్రానికి అదొక వరప్రదాయినియని ఈ ప్రాజెక్టు నిర్మాణం త్వరితగతిని పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తోడ్పడాలని శ్రీ కానుబ్రహ్మానందరెడ్డి అన్నారు.

ఎలక్ట్రికల్ లైసెన్సింగ్ బోర్డు పరీక్షలు

హైదరాబాదు ఆగస్టు 25

సూపర్‌వైజర్లు ఎలక్ట్రిసిటీ యుటిలైజేషన్ ఎలక్ట్రిషియన్లు వైరింగ్ లైసెన్సులకు యోగ్యతా పత్రాలు జారీ చేయడానికై ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ లైసెన్సింగ్ బోర్డువారు దీక్షబద్ధ అనువారి వేలలో పరీక్షలు నిర్వహిస్తుంది.

జర్మనీలో వృక్షాల మ్యూజియం

బాడ్ మెయిన్‌బెర్గ్ బాడ్ ఆగస్టు 25

ఉత్తర జర్మనీలో బాడ్ మెయిన్‌బెర్గ్ ఆరోగ్య కేంద్రంగా ప్రసిద్ధి చెందినది. ఇప్పుడు అది వృక్షముల మ్యూజియంగా రూపొందినది ముప్పై హెక్టార్లలో పదమూడు రకాల కలప చెట్లతోనూ అనేక వనదృశ్యాలతోను ఈ మ్యూజియం అలరారుచున్నది ప్రపంచంలో లభించు కలప రకాలు ఇచ్చట ప్రదర్శింపబడినవి. స్పెయిన్ పోర్టుగీసు వైలీషియా పిమ్మెరనియా తూర్పుపశ్చిమ ఆల్పస్ ఇత్యాదిచోట వనదృశ్యాలు బాడ్ మెయిన్‌బెర్గ్‌లో రూపొందించబడినవి యూరపు శాఖలలో మధ్యధరా ప్రదేశమైనవనదృశ్యాలు సిరియా పాలస్తీనా అమెరికను ఆసియా వనదృశ్యాలు మినీనివి వనదృశ్యం ఆపానుదివులలో దొరకు కలపరకాలు హిమాలయ ప్రాంతాలలో లభించు వన్య విశేషములను కూడ చేకూర్చి ఈ మ్యూజియంలో పాదువరచారు మొత్తం ముప్పై ఆరు వేల చెట్లు మొక్కలు నాటారు

(యు. పి. యస్.

అంబర్ నాథ్ డిఫెన్స్ ఫ్యాక్టరీలో పారాచూట్ల ఉత్పత్తికై పరిశీలన

లోక్‌సభలో శ్రీ మీనన్ ప్రకటన

న్యూఢిల్లీ ఆగస్టు 26 (పి. టి. ఐ.)

అంబర్ నాథ్ డిఫెన్స్ ఫ్యాక్టరీలో పారాచూట్ తయారీ ఉత్పత్తికి సంబంధించి ప్రత్యామ్నాయాలపై పరిశీలన జరుగుతున్నట్టు లోక్‌సభలో శ్రీ మీనన్ రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్ ప్రశ్నోత్తరాల సమయంలో సమాధానమిచ్చారు.

రవాణా సౌకర్యాల అభివృద్ధికై ఉన్నతాధికార సంఘం

శ్రీ జగ్‌జీవన్‌రామ్ ప్రకటన

కలకత్తా ఆగస్టు 26 పి.టి.ఐ.

దేశలోని రవాణా సౌకర్యాల అభివృద్ధికైన అవసరాలపై పరిశీలన జరిపే నిమిత్తం ఉన్నతాధికార సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగినదని భారత రవాణాదారులు రవాణా అభివృద్ధి సంఘ కలకత్తా శాఖవార్షిక సర్వసభ్య సమావేశంలో నేడు ఇక్కడ ప్రసంగిస్తూ కేంద్ర మంత్రి శ్రీ జగ్‌జీవన్ రామ్ అన్నారు.

రవాణాశాఖ సంఘంలోని అడ్డంకులు, సెమన్ టాన్స్‌పోర్టు ఇన్-చార్జి సభ్యుడుని ఈ కమిటీకి అధ్యక్షులుగా నియమించడం జరిగినదని ఆయన అన్నారు.

రవాణా శాఖలో ట్రాన్స్‌పోర్టికై వివిధ ఉప సంఘాలతో బాటు ప్లానింగ్ గ్రూపును ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నదని ఆయన తెలిపారు.

టంకురోడ్లపై సుదూర ప్రయాణాలకు అనువుగా జారీచేయవలసిన రెగ్యులర్ పర్మిట్ల సంఖ్యను రాష్ట్రప్రభుత్వాలతోను రైల్వే మంత్రిత్వ శాఖతోటి సంప్రదించి నిర్ణయించ వలసినదిగా కోరడం జరిగినదని శ్రీజగజీవన్ రామ్ అన్నారు

అస్సాంలో వరద బాధితుల సహాయ కార్యక్రమం

కోటి రూపాయల గ్రాంటు కొరకు కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి

షిల్లాంగ్. ఆగస్టు 26 పి. టి. ఐ.

వరద బాధితులకు సహాయపడేందుకు గాను కోటిరూపాయలఅడ్వాన్స్ గ్రాంటు మంజూరు చేయవలసిందిగా అస్సాం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి విజ్ఞప్తి చేసినట్టు నేడు యిక్కడ అధికారపూర్వకంగా తెలియవచ్చింది.

మైదాన ప్రాంతంలోని ఆరు జిల్లాలలో వంటలకు పూర్తిగా నష్టం కలిగిందని ప్రభుత్వ ప్రతినిధి పేర్కొన్నారు.

వరద బాధితుల సహాయ కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం యిదివరకే 80 లక్షలు మంజూరు చేసింది.

బ్రహ్మపుత్రా నది ప్రవాహం కొన్ని చోట తగు ముఖం పట్టినప్పటికి మొత్తంమీద వరదల పరిస్థితి యథాతథంగా ఉన్నట్టు యిక్కడకు అందిన వార్తలద్వారా తెలుస్తున్నది పై విశాఖ నిర్వహిస్తున్న సహాయక కార్యక్రమాలు ఉచ్ఛస్థితిలో కొనసాగుతున్నవని. మణిపూర్ ఇతర వరద ప్రాంతాలకు ఆహార పదార్థాలసరఫరా ప్రారంభమైందని ఆ ప్రతినిధి తెలియజేశారు.

వరద ప్రమాదం తీవ్రత యిప్పుడు గోపాల్‌పారా జిల్లాకు మారింది.

అక్కడ దుధ్ నదిపై వంతెన వరద నీటిలో తేలియాడుతూవుంది.

గోల్‌పారా సబ్ డివిజన్‌లో 60 వేల కుటుంబాలు తీవ్రంగా నష్టపడ్డాయి.

తూర్పు పాకిస్తాన్‌లో భావే పర్యటన

రెండువారాలపాటు జరుపగలరట

కలకత్తా ఆగస్టు 26 (పి. టి. ఐ.)

ఆచార్య వినోబాభావే తూర్పు పాకిస్తాన్ రంగపూర్ జిల్లాలోని అస్సాం లోని గోల్‌పూర్ ద్వారా సెప్టెంబరు 5వ తేదీన ప్రవేశిస్తారనీ ఆయన పాకిస్తాన్‌లో కొన్ని ప్రాంతాలలో రెండు వారాలపాటు పర్యటిస్తారనీ. సర్వోదయ కార్యాలయం ద్వారా అందిన కార్యక్రమం ద్వారా తెలుస్తున్నది.

ఈ పర్యటనలో ఆయన వెంట ఆరుగురు సహచరులుఉంటారని ఈ పాదయాత్రలో ఆయనకు దుభాషిగా శ్రీమతి ఆశాదేవి ఆర్యనాయకమ్ ఉంటారు భూదాన్ వాయకులు శ్రీ భావేనర్సిమ దినాజ్‌పూర్ జిల్లా రాధికాపూర్ గుండా సెప్టెంబరు 20 28 తేదీలమధ్య పశ్చిమ బెంగాల్‌లో ప్రవేశిస్తారు

శాంతిని శీతనం, 24 పరగణాల జిల్లాలో ప్రముఖ పశ్చిమబెంగాల్ సర్వోదయ నాయకుడు శ్రీ చారుచంద్రభండారీ సాపించిన బైమెండ్ హార్బర్ ఉత్పత్తిమాలమదర్శించాలని శ్రీ భావే తెల్పినట్లు కూడా తెలుస్తున్నది

వేంకటేశ్వర యూనివర్సిటీ అమెరికన్ సాంస్కృతికవారం

మద్రాసు ఆగస్టు 26

అమెరికన్ కాన్సుల్ - జనరల్ డాక్టర్ థామస్ డబ్ల్యు సైమన్ తిరుపతి వేంకటేశ్వర యూనివర్సిటీలో ఆగస్టు 27 సోమవారంనాడు అమెరికన్ సాంస్కృతిక వారోత్సవాలను ప్రారంభిస్తారు. ఇంకా ఆయన గ్రంథ పదర్శనానికి కళా ప్రదర్శనానికి ఫిలిం ప్రదర్శనాలకు కూడా ప్రారంభోత్సవం చేస్తారు. అమెరికా సమాచార కార్యాలయం మద్రాసు వారు ఏర్పాటు చేసిన ఈ సాంస్కృతిక వారోత్సవాలు ఆగస్టు 31 శుక్రవారంతో సమాప్తమవుతవి.

ఈ ప్రారంభోత్సవం యూనివర్సిటీ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ టి. వీ. పురుషోత్తం అధ్యక్షతన సెనేటు హాలులో 27 సాయంత్రం 8 గంటలకు జరుగుతుంది.

సాయంత్రం 5-45 గంటలకుమద్రాసులోని ప్రభుత్వ కళల రేఖి పనుల పాఠశాల ప్రిన్సిపాల్ కే. సి. పణిక్కర్ సెనేటు హాలులో కళా ప్రదర్శనానికి ప్రారంభోత్సవం చేస్తారు ఈ ప్రదర్శనంలో అమెరికా ప్రకృతి సౌందర్యాన్ని చిత్రించే ప్రముఖ అమెరికన్ చిత్రకారులచే వ్రాయబడిన 80 వర్ణచిత్రాలు "ఫేస్ ఆఫ్ అమెరికా" అనే శీర్షికన మెక్ గ్రిన్ శిల్పాలకు బహుమతి పొందిన కొన్ని ఛాయా చిత్రాలను ఏర్పాటు చేశారు. ఇండియాలో వైస్ యం సి ఏ కౌన్సిల్ సలహాదారుగా ఉంటున్న శ్రీ గ్రేస్ సృజనాత్మక జీవనానికి కొన్ని ముఖ్యావసరాలు అనే అంశంపై ప్రసంగిస్తారు. ఈ సందర్భంలో "కళా వారసత్వం" అనే చలనచిత్రం ప్రదర్శిస్తారు

విద్య కళలు సాంకేతిక విజ్ఞాన శాస్త్రాలకు సంబంధించిన ముఖ్య సంపుటాలు గల గ్రంథ ప్రదర్శనం ఒక దాన్ని యూనివర్సిటీ కాలేజీలో ఏర్పాటు చేశారు. అమెరికన్ హోమ్‌యూనియన్ మిగ్లెన్ హోమ్ యాత్ర శ్రీమతి జాక్లిన్ కెనెడి భారత యాత్ర ఇంకా ఇతర వైజ్ఞానిక చారిత్రక అంశాలపై ఫిలిములను యూనివర్సిటీ కాలేజీ సెంట్రల్ హాలులో సోమవారం నుంచి గురువారం దాకా రోజూ సాయంత్రం 8-15 గంటలకు ప్రదర్శిస్తారు.

మంగళవారం సాయంత్రం 4-15 గంటలకు ఢిల్లీలోని అమెరికన్ రాయబార కార్యాలయంలో సాంస్కృతాధికారి జాన్. టి. రీడ్ "అమెరికన్ సాహిత్యంపై భారతీయ ప్రభావం" అనే అంశంపై యూనివర్సిటీ కాలేజీ ఇంగ్లీషు డిపార్టుమెంటు హాలులో ప్రసంగిస్తారు. తిరిగి సాయంత్రం 5-30 గంటలకు "సాహిత్యం సమాజం" అనే అంశంపై సెనేటుహాలులో ప్రసంగిస్తారు. ఈ సభకు గుంటూరు హిందూ కాలేజి ప్రిన్సిపల్ శ్రీ వల్లభ జోస్యుల సుబ్బారావు అధ్యక్షత వహిస్తారు. ఈ సందర్భంలో "అత్యున్నత మానవిక దళలు-రాబర్ట్ ఫ్రాస్ట్" అనే ఫిలిం ప్రదర్శిస్తారు.

బుధవారం ఉదయం 10 గంటలకు డాక్టర్ రిడ్ ఇంగ్లీషు డిపార్ట్‌మెంటు హాలులో యూనివర్సిటీ కాలేజీ ఇంగ్లీషు అసోసియేషన్ కి ప్రారంభోత్సవం జరుపుతారు. సాయంత్రం 4 గంటలకు ఆయన అమెరికా వెళ్ళివచ్చినవారి వారి సంఘానికి సెంట్రల్ హాలులో ప్రారంభోత్సవం చేస్తారు.

యోధుడు జోష్ కల్ట్రిక్ విశ్వవిద్యాలయ విశ్వ విద్యాలయ క్రీడా మైదానంలో ట్రాక్ ఫీల్డ్ పద్దతులు ప్రదర్శిస్తారు.

బొంబాయిలోని ఇండో-అమెరికన్ అసోసియేషన్ డైరెక్టర్ డాక్టర్ పైస్నైక్ వ. లోగన్ "విచ్ఛిన్నకర భేదాలు: అమెరికా అంతర్యుద్ధ ఉపన్యాసం" అనే అంశంపై సాయంత్రం 5-30 గంటలకు సెనేటుహాలులో ప్రసంగిస్తారు ఈ సందర్భంలో "అభిప్రాయ భేదాలు" వాల్ డిసెగ్రెడ్, అనేఫిలిం ప్రదర్శన జరుగుతుంది.

మంగళవారం బుధవారాల్లో ఉదయం అమెరికన్ ఎలిమెంట్ క్రీడా యోధుడు జోష్ కల్ట్రిక్ విశ్వవిద్యాలయ క్రీడా మైదానంలో ట్రాక్ ఫీల్డ్ పద్దతులు ప్రదర్శిస్తారు.

గురువారంనాడు డాక్టర్ లోగన్ అమెరికన్ చరిత్రపై కొన్ని విభిన్నాభిప్రాయాలు అనే అంశంపై గోష్ ప్రారంభిస్తారు. ఈ గోష్ యూనివర్సిటీ కాలేజి హాస్టల్ డిపార్టుమెంటు హాలులో జరుగుతుంది. అమెరికా సమాచార కార్యాలయంలో కల్చరల్ ఆఫీసరు మిస్ మార్తా బరన్స్ "విశ్వవిద్యాలయ రంగస్థలం" పటులు పేక్షకులు అనే అంశంపై ప్రసంగిస్తారు ఇది సాయంత్రం 5-30గంటలకు సెనేటు హాలులో జరుగుతుంది. ఈ సందర్భంలో యూనివర్సిటీ కాలేజి విద్యార్థులు ఒక నాటిక ప్రదర్శిస్తారు.

శుక్రవారం సాయంత్రం 5-30గంటలకు సెనేటు హాలులో యూనివర్సిటి వైస్-ఛాన్సెలర్ శ్రీ ఎస్. గోవిందరాజులు స్నాతకోపన్యాసమిస్తారు. అమెరికా సమాచార కార్యాలయం (మద్రాసు) డైరెక్టర్ శ్రీ రంజో ఫెబిస్ అధ్యక్షత వహిస్తారు.

సూపర్ సానిక్ విమానాల అభివృద్ధికి ప్రయోగాలు

లోక్‌సభలో శ్రీ మీనన్ ప్రకటన

న్యూఢిల్లీ ఆగస్టు 26 (పి. టి. ఐ.)

బెంగుళూరు హిందుస్థాన్ ఏరోనాటిక్స్ కంపెనీ వారు రూపొందించిన సూపర్ సానిక్ జెట్ విమానాల అభివృద్ధికై భారీ ఎత్తున ప్రయోగాలు జరుగుతున్నాయని లోక్‌సభలో నేడు రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్ తెలిపారు.

ఈ అభివృద్ధితో పాటే విమానాల ఉత్పత్తి కూడా అనుకొన్న విధంగా సాగుతున్నదని శ్రీ డి. పి. శర్మ ప్రశ్నకు సమాధానమిచ్చారు.

తూర్పు పాకిస్థాన్‌లో వరదలు

వందలాది ప్రజలు నిరాశ్రయులయినారని పంటలు ధ్వంసమయినాయని వారలు

ఢాకా ఆగస్టు 26 (రాయిటర్)

తూర్పు పాకిస్తాన్‌లో వరదలవల్ల వందలాది ప్రజలు నిరాశ్రయులైనారనీ ఇంత వరకూ ఆరుగురు పిల్లలు ఇద్దరు పెద్దవారు వరదలో కొట్టుకొని పోయారని వార్తలువచ్చాయి. పశువులన్నీ నీటిలో కొట్టుకపోయాయని రాకపోకలకు ఆటంకాలు ఏర్పడ్డాయని కూడా తెలుస్తున్నది

ఒక ప్రాంతంలో వరదలో చిక్కుకొన్న కొంతమంది ప్రజలను మెరక ప్రాంతానికి తెచ్చారు. మిగిలిన వారిని అధికారులు ఎత్తుటకు చేసిన సహాయక కేంద్రాలకు తెచ్చారు.

బోగ్రాలో 500 ఇళ్లుకూలిపోయాయని చాలా ప్రాంతాలలో పంటలు ధ్వంసమయినవని బోగ్రా జిల్లాలో పర్యటించివచ్చిన పాకిస్తాన్ విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ మహమ్మద్ అలీ తెలిపారు.

ఆహార పదార్థాల కల్తీ నేరాలకు జరిమానాలు

హైదరాబాదు ఆగస్టు 26

కల్తీపాలను అమ్మినవేరానికి సరూర్ నగర్ నివాసి ఈశ్వరయ్య అనే వ్యక్తికి నగర మేజిస్ట్రేటు నిన్న 100 రూపాయల జరిమానా విధించారు.

కల్తీ నూనె అమ్మినందుకు హైదరాబాదులోని నూనె వ్యాపారస్తులు పున్నా బాయికి రు. 50లుక వి పెరుగును అమ్మినందుకు లకడీకాపూల్ వెంకటేశ్వర లాడ్జి ప్రొప్రైటర్ రామస్వామికి రు 25లు జరిమానాలను విధించారు పై నేరాలను హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ ఆరోగ్యశాఖ సిబ్బంది పట్టుకొన్నారు.

(ఎ. ఎస్. యస్.)

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మండ్లోయ్ ప్రభృతుల ప్రతిమల దహనం

ఇండోర్‌లో ప్రదర్శనలు

ఇండోర్. ఆగస్టు 26 (పి.టి.ఐ)

సుమారు వేయిమంది విద్యార్థులు నిన్న ఉజయినీలో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బి. ఎన్. మండ్లోయ్ విద్యామంత్రి శ్రీ డాక్టర్ యస్.డి. శర్మ బొమ్మలను తగులబెట్టారు.

ఉజ్జయినీలో మెడికల్ ఇంజనీరింగ్ వ్యవసాయ కళాశాలలను నెలకొల్పవలసిందిగా నినాదాలుచేస్తూ పట్టణ వీధులగుండా ఊరేగింపు జరిపి సాయంత్రం మహీద్ చౌక్‌లో ఈ ప్రతిమాదహన కార్యక్రమం జరిపారు ఉజ్జయిని విద్యార్థులు.

శవదహనానికి పోతున్నప్పుడు వీసుకుపొయ్యే కుండలను విద్యార్థులు నెత్తులపైన పెట్టుకొని ఊరేగింపు పొడుగునా వెళ్ళి మంత్రుల బొమ్మలకు నిప్పంటించటంతోటే వాటిని పగులగొట్టివేయటం మొదలు పెట్టారు.

అంతకుముందు విద్యార్థులు కలెక్టర్ కార్యాలయం ముందుకూడా ప్రదర్శనం జరిపి తమకోర్కెల పత్రాన్ని కలెక్టర్ కుందజేశారు. వారికోర్కెలను ప్రభుత్వానికి నివేదిస్తానని కలెక్టర్ వాగ్దానం చేశారు.

ఉజ్జయినీలో సాంకేతిక కళాశాలల ఏర్పాటుకు అన్ని రాజకీయ పక్షాలు సంస్థలు కలిసి సమిష్టి కార్యాచరణ సంఘాన్ని ఏర్పాటు చేశారు.

తమ కోర్కెను ప్రభుత్వంచేత అంగీకరించ జేయటానికి విద్యార్థి కార్యాచరణ సంఘం ఆదేశాన్ని పురస్కరించుకొని సుమారు అయిదు వేలకుపైగా విద్యార్థులు కాలేజీల నుండి గైర్ హాజరైనారు.

సమష్టి కార్యాచరణ సంఘం అభ్యర్థనను ప్రభుత్వం జాతరు చేయనిపక్షంలో నిరవధికంగా పాఠాలు వదిలివేయటానికి పూనుకుంటానని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సత్యభారాయణ జోషి ప్రకటించారు.

ఉజయిని కాంగ్రెస్ వాదుల ప్రతినిధిసంఘం ముఖ్యమంత్రిని ప్రణాళిక అభివృద్ధిశాఖలమంత్రిని కలుసుకొని అఖిలపక్ష కార్యాచరణ సంఘం అభ్యర్థనలు అందజేశారు.

శ్రద్ధగా విషయాన్ని పరిశీలిస్తానని సెప్టెంబరు మొదటివారంలో ఉజెయినికి వస్తానని ముఖ్యమంత్రి కాంగ్రెస్ వర్గం నాయకులకు చెప్పారు.

పశ్చిమ న్యూగినీలో సమితి పరిశీలకుల పర్యవేక్షణ

హోలాండియా ఆగస్టు 26 [రాయిటర్]

ఈనెల 18వ తేదీన యుద్ధవిరమణ అమలులోకి వచ్చినప్పటినుంచీ పశ్చిమ న్యూగినీలో ప్రవేశించినట్టు చెప్పబడుతున్న ఇండోనీషియన్ దళాలను నిర్బంధంలోకి తీసుకొనడంలోడచ్ అధికారుల చర్యలపై పర్యవేక్షణ జరిపేనిమిత్తం ఇద్దరు సమితిసైనిక పరిశీలకులు నేడు ఇక్కడనుంచి బయలు దేరారు.

గత సోమవారంనాడు సుమారు 80 మంది సైనికులు జలాంతర్గామి నుంచి తీరానికి తేరినట్టు సాక్ష్యం సూచిస్తున్నదని ఈ ప్రాంతంలో సమితి ప్రధాన పరిశీలకుడు ఎలాఫ్ మెలిక్ పేర్కొన్నాడు.

సైనికులను స్వాధీన పరచుకొన్న తర్వాత వారిని ఇండోనీషియాకు తిప్పి పంపివేస్తారని ఆయన చెప్పారు.

యునైటెడ్ కమర్షియల్ బ్యాంక్ లిమిటెడ్ రిజిస్టర్డ్ కార్యాలయం: 2 ఇండియా ఎక్స్‌ఛేంజ్ ప్లేస్. కలకత్తా-1.

ప్రకటన

శ్రీ చివుకుల రామకృష్ణయ్య గారి పేరిట రిజిష్టరు గావబడి ఉన్న యునైటెడ్ కమర్షియల్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క నె 875826-875830 నెంబర్లతో 5 షాటాలకు గల షాటా సర్టిఫికేటు నెం. 12889 పోయినదని తెలియచ్చింది. ఆ దత్తు షాటాలపై ఎవరికైనా హక్కులున్నట్టయితే షాటాని ఈ ప్రకటన వెలువడిన తేదీనుంచి ఒక నెల రోజులలోగా మాకు తెలియజేస్తూ అక్షేపణ తెలుపని పక్షంలో మరొక డ్యూప్లికేటు సర్టిఫికేటు జారీ చేయబడుతుందని ఈ ప్రకటన మూలంగా తెలియజేయడమైనది.

కలకత్తా ఎస్. టి పదాశివన్
1962 ఆగస్టు18 జనరల్ మేనేజర్

$4\frac{1}{2}$ శాతం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి రుణం 1974.

అమ్మకం వెల రూ. 99-50 శాతం

1962 ఆగస్టు 27 వ తేదీన ప్రారంభం

దాదాపు రూ. 10 కోట్లు వసూలు అయిన వెంటనే మొట్టమొదటి ప్రకటన వెలువడంతోనే రుణ స్వీకారాన్ని ఆపివేయడం జరుగుతుంది అయితే ఎట్టి పరిస్థితులలోను 1962 సెప్టెంబరు 1 వ తేదీన వసూళ్ల తర్వాత రుణ స్వీకారం జరుగదు.

ఆ. తెంగుళూరు బొంబాయి. కలకత్తా మద్రాసు బాగపూర్, న్యూఢిల్లీలలోని రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా కార్యాలయాలలోను, ఆ. పాట్నాలోని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచిలోను, ఇ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వవ్యవహారాలను నిర్వహిస్తున్న స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాదు బ్రాంచీలలోను. ఈ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాదు శాఖలు లేని చోట్లలో స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా శాఖలలోను ఉ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాదు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా శాఖలు లేనిచోట్లలో ప్రభుత్వ ట్రజరీలు సబ్ ట్రజరీలలోను దరఖాస్తులు స్వీకరించబడుతాయి.

పూర్తి వివరాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పైన పేర్కొన్న కార్యాలయాలలోగాని లేదా శాఖలలోగాని, లేదా పరైన ట్రజరీలో గాని, సబ్ ట్రజరీలోగాని తెలుసుకోవచ్చును.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

పబ్లిక్ వర్క్స్ శాఖ

చిట్ టెండరు నోటీసు

ఈ క్రింద పేర్కొన్న పనులకై పబ్లిక్ వర్క్స్‌శాఖ కంట్రాక్టర్లనుంచీ, ప్రసిద్ధ ఫర్ముల నుంచి సీలువేసిన టెండర్లు కోరబడుతున్నాయి

క్రమ సంఖ్య	పనిపేరు	కంటాక్టు మొత్తం	బయానా ధరం	టెండరు పత్రాల ఖరీదు	కంటాక్టు స్వభావం	పని పూర్తి చేయవలసిన గడువు
1.	కవాడిగూడలో ఇయస్.ఐ. డిస్పెన్సరీ మొదటిఅంతస్తులో పబ్లిక్ దిగ్బంధాలు కవాడిగూడ జి. ఎస్. లో బంట్రోతుల కొరకు మూడు ఇండ్ల నిర్మాణం.	1 19 000	2 975/-	రు. 12 25	కె 2 సివిల్ వర్క్	ఎనిమిది నెలలు.

1. టెండర్లు 1962 సెప్టెంబరు 21వ తేదీ సాయంత్రం 3-30 గంటలవరకు స్వీకరించబడతాయి.
2. టెండర్లను 1962 సెప్టెంబరు 21వ తేదీ సాయంత్రం 4గంటలకుయీ క్రింద సంతకం చేసినవారు తెరుస్తారు.
3. రేట టెడ్యూలు స్పెసిఫికేషన్లతో సహా ఫారములు 1962 సెప్టెంబరు 10వ తేదీనుంచి 1962 సెప్టెంబరు 18వ తేదీ కార్యాలయపు కార్యాలయపు రోజులలో, పనివేళలలో విక్రయించబడతాయి.
4. ఈ పనిని అగ్రిమెంటు కాయడుపై సంతకం చేసిన తేదీ లగాయతు పైన పేర్కొన్న గడువులోపుగా పూర్తి చేయవలసి ఉంటుంది.
5. ఈ ఆదాయపు పన్ను క్లియరెన్సుసర్టిఫికేట్లను కాంట్రాక్టర్లు మాత్రమే యీ పనులకు టెండర్లు వేయుటకు అర్హులు.
6. మధ్యవర్తి డిపాజిట్ స్టాండర్డు స్పెసిఫికేషన్లలో పరిచయీ పనిని నిర్వహించాలి.
7. ఈ పనులకు టెండర్లు వేయదలచిన నగరం వెలుపలి కంట్రాక్టర్లు తాము పనులలో నిశ్చయంగా టెండరు పత్రాలు పొందునట్లు చూచుకోవాలి. టెండర్లు పోస్టుద్వారా చేరడంలో ఒకవేళ ఏమైనా ఆలస్యం జరిగితే అందుకు ఈ కార్యాలయం అమోదించదు.
8. పైన పేర్కొన్న బయానా మొత్తాన్ని ప్రభుత్వ ట్రెజరీలో "ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పి.డబ్ల్యు.డి. హైద్రాబాదు బిల్డింగ్స్ డివిజన్" పేర దిగువ పద్దుకు జమకట్టి చలానాల డూప్లికేటు ప్రతిని టెండరుతో జతపరచాలి. "మేజర్ హెడ్"పి. డిపాజిట్లు అడ్వాన్సులు పి II పద్దు ఉండని అడ్వాన్సులు. మైనర్ హెడ్. డిపార్టుమెంటల్. అడిషియల్ డిపాజిట్ల పద్దుకు ఇతర డిపాజిట్లు ఎగిక్యూటివ్ ఇంజనీరు, పి.డబ్ల్యు.డి. హైద్రాబాదు బిల్డింగ్స్ డివిజన్ హైద్రాబాదు తరపున బయానా డిపాజిట్లు-సివిల్ డిపాజిట్లు-రెవెన్యూ డిపాజిట్లు.

(సం) (ఎం. శేషమాధవరావు)
మానరింటెండింగ్ ఇంజనీర్ పి. డబ్ల్యు. డి. హెడ్ క్వార్టర్స్ సర్కిల్.



ఆకాశవాణి

మంగళవారం 28-8-1962

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసైకిళ్లు)

ఉ: 6-30 సుప్రభాత 6-35 భక్తిరంజని [విజయవాడ నుండి రిలే] 6-55 కార్యక్రమ వివరణ 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత శిక్షణ విజయవాడ నుండి రిలే 7-30 విజయవాడ వలె 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8 30 కె. ఎమ్. డొమి గోవియోలిన్ 8-45 ప్రసార సమాప్తి.

మ: 11-40 ఉన్నత పాఠశాలలకు 12-10 ఉన్నత పాఠశాలలకు ఉర్దూ 12-30 కార్మికుల కార్యక్రమము